ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14
సంచిక 185

విజయవాడ, జనవరి 6, 1974 ఆదివారం

6 పేజీలు
18 పైసలు

డా॥ పి.వి.కె. రావ్, B. A. (సెక్స్ స్పెషలిస్ట్)
వైద్యవిద్వాన్ – వైద్యాచార్య

దురభ్యాసములవలన కలిగిన నరముల బలహీనత, నపుంసకత్వము, శుక్లనష్టము, శీఘ్ర స్కలనము, సుఖవ్యాధులు శాశ్వతచికిత్స, విసిటీ యంత్రము లతో ప్రత్యేక చికిత్స పోస్టుద్వారా చికిత్సకలదు.

రావూస్ క్లినిక్
ట్రావెలర్స్‌బంగళారోడ్, తెనాలి–522201

కవిరాజ్ MM సేన్ మద్రాసువారి తయారు
ఆమ్లకిరసాయన్
ఆకలి కలుగజేసి ఆహారమును సులభముగా జీర్ణముజేసి కడుపునొప్పి, శూల, పరిణామశూల మొదలగు వాటిపై అమోఘముగా పనిచేయును.
A. P. డిస్ట్రిబ్యూటర్సు. దేవి ట్రేడర్సు,
పులిపాటివారి వీధి – విజయవాడ–1.

పంచాయతీరాజ్ సంస్థల పటిష్ఠతకు ప్రభుత్వం తోడ్పాటు

వాటికి స్వావలంబన కల్పించడం తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జనవరి 5—

రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థలను పటిష్ఠం చేయడానికి పూర్తి సహాయం, మద్దతు కల్పించగలనని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ హామీ నిచ్చారు.

పంచాయతీరాజ్ సంస్థలలో లోపాలు వుంటే, వాటిని తొలగించడానికి తర్వాత గైకొంటామని ఆయన హామీనిచ్చారు

"ఈ సంస్థలను తగువిధంగా మార్చు చేయగలిగితే చేయాలి లేదా రద్దుచేయాలి" అని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థలద్వారా మాత్రమే సాధించగలమని ఆయన అన్నారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి ఏర్పాటు చేసిన సన్మానసభలో సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఈ వివరాలు చెప్పారు.

పంచాయతీరాజ్ సంస్థలు స్వావలంబన సాధించి ప్రభుత్వ సహాయంకోసం నిరీక్షించకుండా చేయడం తన లక్ష్యం. ఆశయమని శ్రీ వెంగళరావు వివరించారు.

పంచాయతీరాజ్ మండలి ప్రభుత్వానికి, జిల్లా పరిషత్తులు, సమితులు, పంచాయతీలు వంటి సంస్థలకు మధ్య ఒక రకమైన అనుసంధానకర్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

పంచాయతీరాజ్ సంస్థల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడానికి పంచాయతీరాజ్ మండలి ఒక వేదికగా వ్యవహరించాలని ఆయన అన్నారు ఇలా వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వం తగు విధంగా పరిశీలిస్తుందని చెప్పారు.

పంచాయతీరాజ్ సంస్థలలోని అనధికారుల అధికారాలను తగించడానికి తాను వ్యతిరేకినని శ్రీ వెంగళరావు చెప్పారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించిన పక్షంలో ఆ వ్యక్తిని ఎదనుంచి తొలగించవచ్చునని ఆయన అన్నారు.

అనధికారులందరు అవినీతిపరులు, అధికారులందరు నీతి పరులన్న అభిప్రాయాన్ని అంగీకరించని శ్రీ వెంగళరావు అధికారులైనా, అనధికారులైనా ఇది ఆయా వ్యక్తులను బట్టి వుంటుందని అన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థలో విశ్వాసం లేని అధికారులు సక్రమంగా పని చేయకూడదని ఆయన అన్నారు. ప్రజల ప్రయోజనాల నిమిత్తం అధికారులకు, అనధికారులకు మధ్య సమన్వయం అవసరమని ఆయన అన్నారు. ప్రజలు పంచాయతీరాజ్ సంస్థల మంచి మరింత సత్ఫలితాలను ఆశిస్తున్నారని, అందువల్ల ప్రజలకు సంబంధించిన సమస్యలపై సత్వర నిర్ణయాలు జరగాలని ఆయన అన్నారు.

పంచాయతీ రాజ్ సంస్థల ఎదలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించడానికి, సమన్వయం సాధించడానికి అసెంబ్లీ సమావేశం తరువాత జిల్లా కలెక్టర్ల జిల్లా పరిషత్ చైర్మన్‌ల సమావేశం జరపాలని యోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన అసెంబ్లీ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి, వివిధ కారణాలవల్ల పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రజలలో ఉత్సాహం కలిగించడానికి బదులు ఆశాభంగం కలిగించిందని అన్నారు.

పంచాయతీల ఆర్థిక శక్తిని పెంపొందించాలని పేర్కొంటూ పేద వర్గాల హెచ్చింపుకు ఇంతవరకు తగిన కృషి జరగలేదని ఆయన చెప్పారు.

అంతకు ముందు మండలి అధ్యక్షులు శ్రీ ఎన్. యతిరాజారావు తమ స్వాగతోపన్యాసంలో శ్రీ వెంగళరావు, నరసింహం కమిటీ సిఫార్సులను అమలుజరపాలని విజ్ఞప్తి చేశారు

గ్రామీణ ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం, విద్యుదీకరణ వదుపాయాలు కల్పించడానికి తోడ్పడే పంచాయతీరాజ్ ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పాలన్న సిఫార్సు అమలు ముఖ్యమని ఆయన చెప్పారు.

గృహవసతి కల్పనకు బృహత్ కార్యక్రమం

ప్రభుత్వం, నాయకులు, ఇంజనీర్లు సహకారంతో పనిచేయాలని శ్రీ గిరి సూచన

మదురై, జనవరి 5— దేశంలో నానాటికి పెరుగుతున్న జనాభాకు గృహవసతి కల్పించడం ఒకబృహత్తర కార్యక్రమమని, ఈ కృషిలో ప్రభుత్వం, ప్రజా నాయకులు, ఆర్కిటెక్ట్స్, ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ నిపుణులు, ప్రజల మధ్య సహకారం అవసరమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సూచించారు.

వేతనాలు ఉద్యోగుల హౌసింగ్ కాలనీకి శంకుస్థాపన కావిస్తూ, ప్రజలకు పీడ కల్పించే కార్యక్రమంలో ఏ మాత్రం కాస్తం పనికిరాదని ఆయన అన్నారు.

పొదుపోపేతమైన వసతులేసేని, నిర్ణీతమైనకాలంలో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

బాగున్న ప్రదేశాలలో గృహనిర్మాణ కార్యక్రమంలో ప్రగతి వున్నప్పటికి పట్టణాలకు తీవ్రదృష్ట్యా మనం చేయవలసినది ఇంకా చాలా వున్నదని ఆయన అన్నారు.

పౌరశాఖాధ్యక్షులుగా గృహ నిర్మాణం పూర్తి అయిన మొగ్గలను అభినందించాలని ఆయన హస్తకళాశిల్పులకు, ఇంజనీర్లకు సూచించారు

పనకు అధ్యక్షత వహించిన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సామాన్యునికి భద్రుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం, ప్రయివేట్ రంగాలమధ్య సహకారం అవసరమని సూచించారు.

విద్యాసంస్థల లక్ష్యం

విద్యార్థులలో శీలం, నైతిక విలువలు పెంపొందించడం వరైన క్రమశిక్షణ ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వం పెంపొందించడం విద్యా సంస్థల లక్ష్యం కావాలని ఆయన టి. టి. ఎస్. సంస్థల విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ సూచించారు.

దేశంలోని యువతీ యువకులను స్వశక్తి మీద ఆధారపడి పనిచేసే మేధావులుగా, త్రమ జీవనపరులుగా తీర్చిదిద్దాలని ఆయన విద్యా సంస్థల వారిని కోరారు.

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య సత్సంబంధాలు, సదభిగహన ముఖ్యమని ఆయన సూచించారు.

స్వాతంత్ర్యయోధులకు విజ్ఞప్తి

దేశంలోని యువకులను ప్రయోజనకారులైన పౌరులుగా తీర్చిదిద్దడంలో తోడ్పడాలని రాష్ట్రపతి స్వాతంత్ర్య యోధులకు సూచించారు.

దక్షిణ మండల స్వాతంత్ర్యయోధుల సదస్సులో ప్రసంగిస్తూ, ధరల పెరుగుదలను అరికట్టడానికి స్వాతంత్ర్యయోధులు సంఘంగా ఏర్పడి, చౌకదుకాణాలు నిర్వహించాలని ఆయన సూచించారు.

లోకంతీరు

"మా వారు రాత్రి తెల్లవార్లూ సినిమాలు చూస్తూ జాగారం చేశారు."

"మా వారు కూడా జాగారం చేశారు గాని, పేకాటలో కూర్చుని వచ్చిన జీతమంతా పోగొట్టుకున్నారు."

అభ్యుదయ సంస్కరణల అమలులో జాప్యంచేస్తే...

ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి వెనుకాడరాదని బలహీనవర్గాలకు మంత్రి రాజారామ్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5—"భూసంస్కరణలను అమలు జరపడంలో ప్రభుత్వం జాప్యం చేస్తే ఈ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి వెనుకాడరాదు" అని విద్యుద్శక్తి కాబినెట్ మంత్రి శ్రీ జి. రాజారామ్ నేడు బలహీన వర్గాలు, అల్ప సంఖ్యాక వర్గాల వారికి పిలుపు ఇచ్చారు.

అల్పసంఖ్యాక, బలహీనవర్గాల రాష్ట్ర స్థాయి సదస్సుకు పాయంత్రం ఇక్కడి నూతన ఎం. ఎస్.ఎ. హాస్టల్ ఆవరణలో ప్రారంభోత్సవం చేస్తూ వివిధ సంస్కరణల అమలును ఈవర్గాలవారు ప్రభుత్వంపై వత్తిడి తేవాలని మంత్రి కోరారు

సంస్కరణలు తక్షణం అమలుజరపని ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి క్రమశిక్షణ నియమావళి వంటి పాకులు అవరోధం కాకూడదని పార్టీ విధానాలు అమలుజరపడం జరిపించడమే నిజమైన క్రమశిక్షణ అని ఆయన అన్నారు.

వివిధ జిల్లాలకు చెందిన సుమారు 150 మంది ప్రతినిధులు పాల్గొన్న సమావేశానికి సంఘం అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ ఎన్. వి. జగన్నాథం అధ్యక్షత వహించారు.

తొలుత సంఘం కార్యదర్శి శ్రీ పి. పాండురావు సభికులకు స్వాగతంచెప్పారు.

అభ్యుదయ నిరోధకులు కాంగ్రెసుపార్టీలో కూడా తిష్ట వేసుకుని కూర్చున్నారని అభ్యుదయ సంస్కరణలు అమలుజరగకుండా బాగు అడ్డుపడుతున్నారని పార్టీ సభ్యులుగా కొనసాగుతూ ప్రజానిని బలహీనపరుస్తున్నారని శ్రీ రాజారామ్ అన్నారు.

బలహీన వర్గాల పేరుతో రాష్ట్రంలో సుమారు వందకు తక్కువ గాకుండా సంఘాలు వున్నాయని, వివిధ సంఘాలుగా విడిపోయి ఈ వర్గాలవారు అనైక్యంగా వుండడంతో స్వార్థపరులు వారిని తమ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని, అందువల్ల బలహీన వర్గాల వారంతా సమైక్యం కావాలని మంత్రి ఉద్బోధించారు.

దేశజనాభాలో సుమారు 85 వంతులు మంది బలహీనవర్గాలవారు ఫుండికూడా అధికారాన్ని హస్తగతం చేసుకొనలేకపోవడం విచారకరమని, అల్పసంఖ్యాకులుగా వున్న ఉన్నతవర్గాలవారి చేతులలో అధికారం పెట్టి వారిచుట్టూ తిరగడం దురదృష్టకరమని మంత్రి అన్నారు.

1977 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలనాటికైనా అల్ప సంఖ్యాక, బలహీన వర్గాలవారు తమ జనాభా నిష్పత్తిలో స్థానాలు గెలుచుకొని, నాయకత్వం చేజిక్కించుకోవాలని శ్రీ రాజారామ్ అన్నారు.

1977 ఎన్నికల అనంతరం నాయకత్వం చేజిక్కించుకునేందుకు, అభ్యుదయ సంస్కరణలమీదకు ప్రభుత్వంపై వత్తిడి దృఢతీరులో ఒక యజ్ఞం చేసినట్టు ఒక ప్రకటన చేసినట్లు కృషిచేయడం అవసరమని శ్రీ రాజారామ్ ఉద్ఘాటించారు.

'వాస్తవాలకువిరుద్ధం'

శ్రీ జనార్దనరెడ్డిచే శ్రీ రామేశ్వరరావు ప్రకటన ఖండన

హైదరాబాదు, జనవరి 5— పార్లమెంటు సభ్యుడు శ్రీ రామేశ్వరరావుచేసిన పత్రికా ప్రకటన తప్పుత్రోవ పట్టించేదిగాను వాస్తవ విరుద్ధంగాను వుందని ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు ఫోరమ్ కార్యదర్శి శ్రీ కె. జనార్దనరెడ్డి నేడు ఖండించారు.

సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని శ్రీ రావు స్వయంగా ఫోరమ్ అధ్యక్షుడికి లేఖ వ్రాశారని శ్రీ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వఅభివృద్ధికార్యక్రమాలకు, జాతీయ కార్యక్రమాలకు సహకారం ఇవ్వాలని శ్రీరావు తమ ప్రసంగంలో కోరారని తెలియజేసి, సమావేశంలో వ్యక్తమైన ఏకాభిప్రాయం, చైర్మన్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటన సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన అభిప్రాయమని శ్రీ రెడ్డి తెలియజేశారు.

సమావేశం మధ్యలోనే ఆయన అధ్యక్షత ఎనివుందని చెప్పి వెళ్ళిపోయారని, చైర్మన్‌కు వ్రాసిన లేఖలో తన విన్నాణి ప్రాయాలను దిగారు చేయమని కోరారని శ్రీ రెడ్డి తెలియ జేశారు.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో సర్దుబాట్లు

కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 5— కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల మధ్య సీట్ల పద్దుబాట్లపై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి కొత్త ప్రయత్నంగా ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు నేడు ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌లతో చర్చలు జరిపారు.

ఈసమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ చర్చలు అనంపూర్తిగా జరిగినవని, ఈ చర్చలు తిరిగి కొనసాగుతాయని సి. పి. ఐ నాయకుడు శ్రీ జెడ్. ఎ. అహ్మద్ చెప్పాడు.

కమ్యూనిస్టు పార్టీతో తమ పార్టీ తరపున సంప్రతింపులు నిర్వహించడానికి కాంగ్రెసు పార్టీ తరపున శ్రీ బహుగుణ శ్రీ యాదవ్‌లను కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మ నియమించారు.

కమ్యూనిస్టు పార్టీ తరపున శ్రీ రమేశ్ ఏస్తా, శ్రీ కాళీశంకర్ శుక్లా, శ్రీ మునిగురుప్రసాద్, ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

అంతకుముందు ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం పార్టీ అభ్యర్థుల నిర్ణయానికి అనుసరించవలసిన పద్ధతుల గురించి తమలో తాము చర్చలు జరిపారు.

గ్రామీణ ప్రాంతాలలో విద్య సౌకర్యాలు కల్పించడానికి డిప్లొమా లేదా డిగ్రీ వున్న వారిని కొద్దికాలం శిక్షణ తరువాత పైద్యులుగా వినియోగించు కొనాలని సూచించారు.

టేప్స్ అప్పగించడానికి నిక్సన్ తిరస్కృతి

దీనివల్ల ప్రెసిడెంట్‌పై కోర్టు ధిక్కరణ నేరం మోపడానికి అవకాశం

వాషింగ్టన్, జనవరి 5— వాటర్‌గేట్ జాంఘటనకు సంబంధించి తన సంభాషణల టేప్స్, పత్రాలు ఇవ్వాలన్న సెనేట్ వాటర్ గేట్ కమిటీ ఉత్తర్వును ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న తిరస్కరించారు.

ఈ ఉత్తర్వు ప్రెసిడెంట్ కమ్యూనికేషన్స్ రహస్యంగా వుండాలనే విధానాన్ని నిష్ఠపడుతుందని. వాటర్‌గేట్ వ్యవహారంపై క్రిమినల్ దర్యాప్తుకు హాని కల్గిస్తుందని నిక్సన్ పేర్కొన్నారు.

ఈ ఉత్తర్వును నిక్సన్ తిరస్కరించడం వలనే, ఆయన కోర్టు ధిక్కరణ నేరం చేసినట్టు పరిగణించబడే అవకాశం ఏర్పడుతుంది.

కాంగ్రెసు ఆమోదించిన ఒక బిల్లుకు అనుగుణంగా వాటర్‌గేట్ కమిటీ ఈ ఉత్తర్వు జారీ చేసింది.

కమిటీ చెయిర్మన్, ఉత్తర కరోలినా సెనేటర్ శామ్ ఇర్విన్‌కు వ్రాసిన లేఖలో నిక్సన్ తమ తిరస్కృతిని తెలియజేశారు.

కోర్టు ధిక్కారనేరంతనపై విడుతుందన్న విషయం నిక్సన్ నమ్ముతున్నారా అన్న ప్రశ్నకు సమాధానంగా న్యాయసంబంధమైన ప్రశ్నలకు జవాబు ఇవ్వజాలము అని వైట్ హౌస్ ప్రతినిధి ఒకరు అన్నారు.

అనంతర తర్వ ఎమి కాగలదో తాను చెప్పజాలనని ఆయన అన్నారు

టేప్‌లు అప్పగించడానికి విధించిన గడువు ముగిసిన మూడు గంటల తరువాత నిక్సన్ తమ నిర్ణయాన్ని ప్రకటించారు.

పొడుగైన వాక్యం

లండన్, జనవరి 5— వక్రదృష్టిలో రూపొందించిన ప్రభుత్వంలో న్యాయశాస్త్రానికి సంబంధించిన అంశాలలో అనేక పదాలను ఒకే వాక్యంలో తోడిస్తుంటారు. అలాగే ప్రస్తుతం పరిశీలనలోవున్న పన్ను విధించు ఉట్టం సవరణ బిల్లులోని ఒక సెక్షన్‌లో 158 పదాలు కలిగిన వాక్యం ఒకటున్నది. మరొక సెక్షను ఇచ్చిన వివరణలో మొదటి ఫుల్‌స్టాప్ కనిపించేలోగానే 280 పదాలు వున్నాయి.

అఖిల భారత ఆదాయపు పన్ను శాఖ గజిటెడ్ ఉద్యోగుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. రహా ఈ విషయాన్ని వెల్లడించారు.

ఉత్తమ రచనలకు సాహిత్య అకాడమీ బహుమతులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 1973–74 సంవత్సరానికి ఈ కింది రెండు అంశాలపై వచ్చిన ఉత్తమ రచనలకు 3,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిర్ణయించింది.

20 వ శతాబ్దంలో "ఆధునిక కవితా రీతులు. వార్తా పత్రికా రూప "ఆధునికత" అన్న అంశాలపై ఈ సంవత్సరాంతంలోగా ఒక్కొక్క అంశంపై 250 ఫుల్‌స్కేప్ పేజీలు మించకుండా గ్రాడ్యుయేషన్ అకాడమికి అందాలని కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు పేరొక ప్రకటన చేశారు.

15 సంవత్సరాలలోపు బాల బాలికలకు నచికివచ్చే విధంగా ఆంధ్రదేశ చరిత్రకు సంబంధించిన నవల, ఒక్కొక్కటి 20 పేజీలకు మించని మూడు నాటికలు (ఒక గ్రంథంగా) అకాడమికి సెప్టెంబర్ 30వ తేదీలోగా పంపాలని శ్రీ రామానుజరావు ప్రకటించారు. అయితే ఈ రచనలు రచయితలు మాత్రమే వ్రాసినవి అయి వుండాలి.

ఉత్తమ రచనకు ఒక్కొక్కదానికి 1001 రూపాయలు బహుమతి ఇవ్వడానికి నిర్ణయించారు.

నాలుగు కోస్తా జిల్లాలలో ముఖ్యమంత్రి పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— ఐ. ఐ. శ్రీకాకుళం, ఉభయ గోదావరి జిల్లాలలో వారం రోజులపాటు పర్యటించేందుకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, అడ్వకేట్ పి. సి. అధ్యక్షుడు శ్రీ వీరమాత నేని వెంకట నారాయణ ఈ సాయంత్రం రైలులో బయలుదేరారు

రేపు మధ్యాహ్నం విశాఖపట్నం చేరుకుని, జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొని, విశ్వవిద్యాలయంలో ఒక ఉత్సవంలో ప్రసంగించి, న్యాయవాదులను కలుసుకుంటారు.

మర్నాడు, సింహాచలం వెళ్ళి అక్కడి నుంచి శ్రీకాకుళం జిల్లాలో పర్యటించి తిరిగి అర్ధరాత్రికి విశాఖ చేరుకుంటారు.

ఎదిమిదవ తేదీన అనకాపల్లి వచ్చి, మధ్యాహ్నానికి కాకినాడ చేరుకుంటారు. ఆ సాయంత్రం, మర్నాడు తూర్పు గోదావరిజిల్లాలో పర్యటించి 10 వ తేదీ రాజమండ్రి నుంచి బయలుదేరి ఉదయం తొమ్మిది గంటలకు కొవ్వూరు చేరుకుంటారు పదవ తేదీ ఆ జిల్లాలో పర్యటించి ముఖ్యమంత్రి నగరానికి తిరిగి వస్తారు.

పి. సి. సి అధ్యక్షులు 11వ తేదీ నుంచి 15 వ తేదీవరకు ఏలూరులో వుంటారు.

ముఖ్యమంత్రి 'ఈద్' శుభాకాంక్షలు

హైదరాబాద్, జనవరి 5— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈద్ పండుగ సందర్భంగా శుభాకాంక్ష సందేశం అందజేస్తూ, అవసరమైన సందర్భాలలో త్యాగం ప్రదర్శించే ప్రేమతో ఐక్యత పండుగ వల్ల కలగాలని అన్నారు.

ముస్లిం బోధకులకు ముఖ్యమైన పండుగ అయిన ఐక్రీద్. నమ్మిన ఆశయం కోసం ఎంతటి మహోన్నత త్యాగానికయినా దిగాలని బోధిస్తున్నది అని ముఖ్యమంత్రి వివరించారు.

నగరాలలో ఐక్రీద్ పండుగ నేడు జరిపారు. ఉదయం 9-30 గంటలకు "ఇద్గా మీర్ ఆలమ్" వద్ద ప్రార్థనలు జరిపారు మౌలానా హుసేనుద్దీన్ ఆక్రీల్ ఐక్రీద్ ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు

మరి వివరీతంగా వున్నప్పటికి లక్షకు పైగా ముస్లిమ్‌లు ఈ ప్రార్థనలో పాల్గొన్నారు. మౌలానా ముసీరుద్దీన్ ప్రార్థనలు జరిపారు

ప్రార్థనల అనంతరం కొంతమంది హిందువులు ముస్లిమ్‌లకు ఈ సందర్భంగా తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

పోలీసు కమిషనర్ కృష్ణమాచార్యులు' డిప్యూటీ కమిషనర్ శ్రీ విజయరామారావు దక్కని బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఎన్నింటి గంటలవరకు ఆర్. టి సి బస్సులను ఈద్గా వద్దకు ప్రత్యేకంగా నడిపారు

నికిందరాబాద్‌లోని మసీదులలో కూడా ఇదేవిధంగా ప్రార్థనలు జరిగాయి

విజయవాడలో ఈద్ పండుగ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 5— విజయవాడలో ఈద్ పండుగ సందర్భంగా 20 మసీదులలో సుమారు 50 వేల మంది ముహమ్మదీయులు నేటి ఉదయం 9-30 గంటలనుంచి 10-30 గంటల వరకు ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరొకరు శుభాకాంక్షలు అందజేసుకున్నారు.

కల్తీ మందుల నిరోధానికి చర్యలు

ఫార్మా సూటికల్ కాంగ్రెస్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 5— దేశంలో కల్తీ మందుల తయారీని అరికట్టడానికి యంత్రాంగాన్ని పటిష్ఠం చేయవలసిన అవసరం వున్నదని భారత ఫార్మాసూటికల్ కాంగ్రెస్ సూచించింది

రజతోత్సవ సమావేశాలను ముగించిన కాంగ్రెస్ ఒక తీర్మానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ సంస్థలను ఆరోగ్య శాఖనుంచి వేరుచేసి ఔషధాల పరీక్షకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరింది.

పాకిస్తాన్‌లో చైనా చే ఆయుధాల ఫ్యాక్టరీ స్థాపన

న్యూఢిల్లీ, జనవరి 5 — ఉన్నతాధికారాలు కలిగిన చైనా మిలిటరీ ప్రతినిధివర్గం ఒకటి రేపటి నుంచి పాకిస్తాన్‌లో పర్యటించనున్నది. 12 మంది సభ్యులు కలిగిన ఈ ప్రతినిధివర్గం రాకతో రెండు దేశాల మధ్య సైనిక రంగానికి సంబంధించి మరింతగా సన్నిహిత సంబంధాలు ఏర్పడే అవకాశాలు వున్నట్లు విదేశీ విల్లడించింది

చైనా సైనిక దళాల ఉపప్రధానాధికారి ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు పాకిస్తానీ సైనిక, రాజకీయ నాయకులతో ఈ ప్రతినిధివర్గం చర్చలు జరపవలసివుంది

తమ దేశాన్ని సందర్శిస్తున్న చైనా సైనికాధికారిని యుద్ధనిపుణుడిగా, చైనా "లాంగ్ మార్చ్"కి సంబంధించిన ప్రముఖుడిగా అభివర్ణించడం మినహా ఇస్లామాబాద్‌లో వెలువడిన అధికార ప్రకటనలో ఈ పర్యటనకు సంబంధించిన ఎటువంటి వివరాలు పేర్కొనడం జరుగలేదు చైనా సైనిక సమాచారశాఖ సైన్యకమాండర్ ఈ ప్రతినిధివర్గానికి ఉపనాయకునిగా వ్యవహరిస్తారు.

పాకిస్తాన్‌లో ఆయుధాల ఫ్యాక్టరీ నిర్మించడానికి చైనా సుముఖంగా వున్నట్లు ఇస్లామాబాద్‌లోని విదేశీ విలేకరి ద్వారా తెలుస్తున్నది

బంగ్లాదేశ్ ఏర్పడిన పూర్వం వెనుకటి రోజుల్లో పాకిస్తాన్‌లో చైనా లోగిన ఒక ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని నిర్మించింది.

ఉస్మానియా యూనివర్సిటీ కాలేజీలు ఏడవ తేదీన పునః ప్రారంభం

హైదరాబాద్, జనవరి 5— ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలోని ఇంజనీరింగ్, సైన్సులకు కాలేజీలనుగా అన్ని కాలేజీలు హాస్టళ్ళు ఏడవ తేదీ సోమవారం నుంచి తెరువబడతాయని రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

పెట్రోల్ విషయంలో వర్ధమాన దేశాలకు తోడ్పాటు

పెట్రోల్ ఎగుమతి దేశాలసంస్థ పరిశీలిస్తున్నట్టు ప్రధాన కార్యదర్శి ఖేనే ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 5— పెట్రోలు ధరల పెరుగుదలవల్ల తమపై పడిన అదనపు భారాన్ని తగించుకునేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయపడే అనేక చర్యలను పెట్రోలు ఎగుమతి దేశాల సంస్థ పరిశీలిస్తున్నది.

సంస్థ సెక్రటరీ జనరల్ రహమాన్ ఖేనే ఆకాశవాణికి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాయపడేందుకు ద్యాంకిని ఏర్పాటు చేయడం, పెట్రోలు ధరను నిర్ణయించడం లేక, తేలిక ముడిసరుకు రూపంలోను చెల్లించడానికి వీలుగా విధానంపైన అన్నవి ఈ చర్యలలో చేరివున్నాయని చెప్పారు.

ఒరిస్సాలో సి.పి.ఐతో ఎన్నికల సర్దుబాట్లకు కాంగ్రెస్‌పార్టీనిర్ణయం

భువనేశ్వర్, జనవరి 5— ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీతో ఎన్నికల సర్దుబాట్లు జరుపుకొనాలని ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం నేడు ఏకగ్రీవంగా నిర్ణయించింది

ఈ విషయమై కమ్యూనిస్టు పార్టీతో చర్చలు జరపడానికి సి.పి.ఐ అధ్యక్షురాలు శ్రీమతి నందినీ సత్పతి నాయకత్వాన ఆరుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ కమిటీ మూడు రోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది ఈ సమావేశంలో రానున్న ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయానికి రెండు మార్గదర్శక సూత్రాలను రూపొందించారు.

ప్రగతి పార్టీ నాయకత్వానగల అభివృద్ధి విరోధులకు వ్యతిరేకంగా ఒరిస్సా కాంగ్రెసు జరుపుతున్న రాజీలేని పోరాటంలో చురుకుగా పాల్గొనేవారికి పార్టీకి అచ్చితంగా విధేయులై వున్న వారికి పార్టీ టిక్కెట్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శులలో ఒకరు శ్రీ వల్లభ పాణిగ్రహి చెప్పారు.

"యాజమాన్యమే ప్రతిష్టంభన కలుగజేస్తున్నది"

ఎయిర్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ నాయకుని విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 5—ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో 43 రోజుల లాకౌట్ ఎత్తివేయడానికి సంబంధించి జరుగుతున్న చర్చలలో యాజమాన్యమే ప్రతిష్టంభన కలుగజేస్తున్నదని ఎయిర్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నేడు విమర్శించింది.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కె. మజుందార్ నేడొక ప్రకటనచేస్తూ, కొత్త విషయాలను, దురాశలను తొలగించడంలో యాజమాన్యానికి గల హక్కును యూనియన్ అంగీకరించిందని అన్నారు

'సమస్య అల్లా, మాకు తటస్థకారంగల హక్కులను ఎరికజేసుకోవాలని మాత్రమే మేం కోరుతున్నాం" అని ఆయన అన్నారు.

ఆహార వాణిజ్య సంస్థలో సమ్మెల నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 5— భారత ఆహార వాణిజ్య సంస్థలో మరి ఆరు నెలలపాటు ఏ విధమైన పారిశ్రామిక వివాదం సంబంధ సమ్మెలను భారత రక్షణ నియమాల క్రింద ప్రభుత్వం రద్దు చేసింది

ప్రభుత్వం జారీచేసిన ఈ ఉత్తర్వు నిన్నటి నుంచి అమలులోకి వచ్చింది.

68 సం॥లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యం (రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు)
రాలామిత్రీ, పపేదామిత్రీ రజితము, కుంకుమపువ్వు మొ॥ అనేక వస్తు సముదాయము అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, ఎటుత్సాహము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మయినది
220 గ్రా. డబ్బా రు. 5–50. పోస్టేజీ అదనము
పి.శి.ఏ.అండ్ కో. పెరిదేపు, ప్రకాశం జిల్లా
పెద్ద క్యాట్లాగు. వైద్య సలహా ఉచితము. ఏజెన్సీలు ఇవ్వబడును

1974 జనవరి 6 ఆదివారం	1974 జనవరి 7 సోమవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య శుద్ధ త్రయోదశీ: రా॥ 11-23 రోహిణీ: మ॥ 2-49 వర్జ్యం: ఉ॥ 7-15 నుంచి రా॥ 8-50 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య శుద్ధ చతుర్దశీ: రా॥ 9-11 మృగశిర: మ॥ 1-22 వర్జ్యం: రా॥ 9-12 నుంచి 10-42 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఎరువుల కొరత

ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన క్రూడాయిల్ కొరత, దాని ధరల పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థను అనేక విధాలుగా దెబ్బతీయబోతున్నది. మోటారు వాహనాలకు, పరిశ్రమలకు కావలసిన పెట్రోల్ కొరత సరే, మన ఎరువుల ఉత్పత్తి కార్యక్రమాలకు కూడా తీవ్ర విఘాతం తగిలేటట్టుగా కనబడుతున్నది.

మరిపెక్కు విషయాలలోవలెనే రసాయనికపు ఎరువుల విషయంలో కూడా ఇండియా స్వయం సమృద్ధం కాదు. మనకు కావలసిన ఎరువులలో చాలవరకు దిగుమతిచేసుకోవలసి వస్తున్నది. అయితే, క్రూడాయిల్ కొరత, ధరల పెరుగుదలవల్ల ఇంతకుముందు మనం కాంట్రాక్టులు కుదుర్చుకున్న దేశాలు కూడా ఇప్పుడు ఒప్పందాల ప్రకారం ఎరువులను సరఫరా చేయలేమని తెలియజేశాయట.

ఇందువల్ల ఆహారధాన్యాల ఉత్పత్తికి నిర్ణయించిన లక్ష్యాలు తారుమారుకాక తప్పదు. 1974-75 సంవత్సరంలో అంచనా వేసిన ఉత్పత్తి లక్ష్యం 11 కోట్ల 80 లక్షల టన్నులు. ఈ లక్ష్యాన్ని సాధించడం కష్టమని మొన్న న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ రాష్ట్ర మంత్రుల సమావేశంలో చెప్పారు.

దిగుమతులకు వర్తించే ఇబ్బందులే దేశంలో ఎరువుల ఉత్పత్తికికూడా వర్తిస్తాయి. జపాన్ మొదలైన దేశాల సహాయంతో అయిదవ ప్రణాళికా కాలంలో తలపెట్టిన అయిదు ప్రభుత్వ రంగం ఎరువుల కర్మాగారాల నిర్మాణం ఇప్పుడు సాధ్యపడేటట్టుగా లేదట. ఇందుకు కావలసిన యంత్రాల ధరలు విపరీతంగా పెరిగిపోనున్నాయి. అందువల్ల అయిదవ ప్రణాళికలో ఎరువుల ఉత్పత్తికి కేటాయించిన ధనం ఏమాత్రం సరిపోదట. దీని ఫలితంగా అయిదవ ప్రణాళికలో ఎరువుల ఉత్పత్తి, దానివల్ల ఆహారోత్పత్తి లక్ష్యాలు కూడా దెబ్బతినగల ప్రమాదం ఏర్పడుతున్నది.

ఈ ప్రమాదాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించడానికి ప్రత్యామ్నాయ మార్గం లేకపోలేదు. భూసారాన్ని పెంచడానికి ఎరువులు కావాలి. కాని, రసాయనికపు ఎరువులు మాత్రమే ఎరువులు కావు. ఇతర విధాలైన ఎరువులతోకూడా భూసారాన్ని పెంచవచ్చు. రసాయనికపు ఎరువులు రాకముందు ఇతరవిధాలైన ఎరువులనే మన దేశంలో రైతులు ఉపయోగించేవారు. తిరిగి వీటిని ఉపయోగంలోనికి తీసుకురావలసిన అవసరం కలిగేటట్టున్నది.

మొన్న న్యూఢిల్లీలో రాష్ట్రాల వ్యవసాయ, పట్టణాభివృద్ధి, స్థానిక స్వపరిపాలన శాఖల మంత్రుల సమావేశం ప్రత్యేకించి ఈ విషయాన్ని చర్చించడానికే జరిగింది. పట్టణాలలో, పల్లెలలో పోగుపడే పెంటకుప్పల నుంచి ఎరువులు ఉత్పత్తి చేయడానికి కార్యక్రమాలను చేపట్టవలసిందని కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఉద్బోధించారు. ఈ విధంగా ఏడాదికి అరవై కోట్ల టన్నుల ఎరువులు తయారుచేయవచ్చునని ఆయన అంచనా వేశారు. అయితే, ఇందుకు తగిన కర్మాగారాలను నెలకొల్పాలి. ఇవికాక, ఇంకా పచ్చి ఎరువులు మొదలైనవాటిని ఉపయోగించడం ద్వారా భూసారాన్ని పెంచడానికి ప్రయత్నాలు జరగాలి.

ఇవి ఏవీ రసాయనికపు ఎరువులఅంతగా ఫలప్రదమైనవి కానిమాట నిజమే. అమెరికా వంటి దేశాలు తమ వ్యవసాయోత్పత్తులను గణనీయంగా పెంచుకోగలగడానికి ఒక ముఖ్య కారణం రసాయనికపు ఎరువుల వాడకమే. అయినా, ప్రస్తుతపు క్లిష్ట సమయంలో ఇండియావంటి పేద దేశం కేవలం వీటిపైనే ఆధారపడడం కష్టం. రసాయనికపు ఎరువులను సాధ్యమైనంత హెచ్చుగా సంపాదించడానికి ప్రయత్నిస్తూనే, ఇతర విధాల ఎరువులను కూడా ఉపయోగించుకోవాలి.

ఎరువుల దిగుమతికి తీవ్రమైన అంతరాయం

కాంట్రాక్టుల ప్రకారం సరఫరా చేయలేమని అమెరికా, తదితర దేశాలు తెలియజేసినవట

న్యూఢిల్లీ, జనవరి 5— పెట్రోల్ సంక్షోభం, ఎత్తిపూపియా సంక్షోభం దృష్ట్యా ఎరువుల సరఫరా ఒప్పందాలను తాము పూర్తిగా నెరవేర్చజాలమని పశ్చిమ యూరప్, అమెరికా, జపాన్‌లలోని ఎగుమతి దారులు తెలియచేసినట్టు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

అయితే, తూర్పు యూరపియన్ దేశాలతో ఒప్పందాలు సక్రమంగానే అమలు జరిగేటట్టు వున్నాయని ఆయన విలేకరుల సమావేశంలో చెప్పారు.

ఎరువుల కాంట్రాక్టులలో ఏర్పడిన ఈ పరిస్థితివల్ల పరికరాల అందుబాటు అత్యంత పరిస్థితిలో పడిందని, ఖరీఫ్‌పంట కాలానికి సంబంధించి పరిస్థితి భయం కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ దేశాలనుంచి 3.86 లక్షల టన్నుల ఎరువులు దిగుమతి చేసుకొనడానికి కాంట్రాక్టులు వున్నాయి. ఈ సరఫరాలు ఏ మేరకు ఆలస్యమవుతున్నాయి. వచ్చే సంవత్సరానికి కాంట్రాక్టులు కుదుర్చుకొనడం కష్టమయేటట్టు వున్నదని ఆయన చెప్పారు.

ఖరీఫ్, రాబీపంట కాలానికి 39 లక్షల టన్నుల ఎరువులు అవసరమవుతాయి. దేశంలో ఉత్పత్తిఅయిన, దిగుమతి చేసుకున్న ఎరువులమొత్తం 32 లక్షల టన్నులు.

దేశంలో ప్రస్తుతం 22 లక్షల టన్నుల ఎరువుల ఉత్పాదక శక్తి వుండగా 14.5 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నది.

ఎరువుల కర్మాగారాల ఉత్పత్తి శక్తిని పది లక్షల టన్నులు హెచ్చించాలని నిర్ణయించారు.

కిసింజర్-డయాన్ చర్చలు

వాషింగ్టన్, జనవరి 5— ఇజ్రాయెల్ సేనలను, సూయెజ్ తూర్పు తీరానికి వాపసుగా, ఏకపక్షంగా ఉపసంహరించుకొనడానికి గల అవకాశాల గురించి, అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిసింజర్, ఇజ్రాయెల్ రక్షణ మంత్రిమోషే దయాన్ ప్రధానంగా చర్చించారు.

సూయెజ్ రంగంనుంచి ఈజిప్టు భారీ ఆయుధాలు తొలగించే వరకుమీదట మాత్రమే ఇజ్రాయెల్ ఉపసంహరణ జరుగుతుందని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

సైన్యం వెనుకకు తరలించే కార్యక్రమం పెంటనే కాలవలెరవడం, కాలవను ఇజ్రాయెల్ ఉపయోగించడానికి ఒప్పందం వుండాలన్నవి ఇతర వరతులు.

ఈజిప్టు, ఇజ్రాయెల్ సైనికబృందం చర్చలు

జనీవా, జనవరి 5— సూయెజ్ రంగంలో సేనలను వెనుకకు తరలించే విషయమై పరిశీలిస్తున్న ఈజిప్టు ఇజ్రాయెల్ సైనిక అధ్యయనబృందం నిన్న 140 నిమిషాలపాటు చర్చలు జరిపి సాంకేతిక వివరాలు చర్చించారు.

బృందం తిరిగి సోమవారంనాడు సమావేశమవుతుంది.

హింద్ సైకిల్ ఫ్యాక్టరీ ప్రభుత్వం స్వాధీనం

బొంబాయి, జనవరి 5— హింద్ సైకిల్స్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. ఈ ఫ్యాక్టరీలో 25 వందల మంది కార్మికులు వున్నారు.

గత ఆగస్టునుంచి మూతపడి వున్న ఈ ఫ్యాక్టరీ నేనిని కేంద్రమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నిన్న తిరిగి ప్రారంభించారు.

ప్రధానితో సీపీ.సీ. సేథి చర్చలు

మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ గురించి

న్యూఢిల్లీ, జనవరి 5— మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ తమ మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చించినట్టు తెలుస్తున్నది.

ఇంకా తుది నిర్ణయం జరగినప్పటికి వంచాయత్‌రాజ్ మంత్రి బాబూరామ్ శుక్రవారోదిని మంత్రివర్గం నుంచి తొలగించే అవకాశంవున్నట్టు తెలుస్తున్నది

రాష్ట్ర సమైక్యత పరిరక్షణ

అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి సూచనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— తెలుగు ప్రజల మధ్య సమైక్యతను విచ్ఛిన్నం ప్రభుత్వ చర్యగా ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రదేశ వాదికాన్ని తగ్గించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. లింగేశ్వరరావు నేడొక ప్రకటనలో ప్రభుత్వానికి సూచించారు.

జనాభా, ఆర్థిక స్థోమత, తదితర అంశాల ప్రాతిపదికపై హైదరాబాదీ, నికిందరాబాదీ జంటనగరాలను కలుపుకుని మొత్తం రాష్ట్రాన్ని 25 జిల్లాలుగా పునర్విభజన చేసి, ప్రతి అయిదు జిల్లాలను కలిపి, ఒక ప్రాంతంగా ఉత్తర, దక్షిణ, తూర్పు పశ్చిమ, మధ్య ప్రాంతాలుగా వ్యవహరించి, వాటి ప్రధాన కేంద్రాలుగా వరంగల్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్‌లను నిర్ణయించాలని ఆయన సూచించారు.

హైదరాబాద్‌లో నిఘా శాఖ అధికారుల దాడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— నిఘా శాఖ అధికారులు ఈ నెల మొదటి తేదీన నగరంలోని అసిఫ్‌నగర్‌లో అనధికారంగా వున్న గిడ్డంగిపై దాడి జరిపి 214 బస్తాల మొక్కజొన్న మూకను స్వాధీనం చేసుకున్నారు. ఈ పంట విలువ 16 000 రూపాయలు ఈ సందర్భంగా గిడ్డంగి భాగస్వామిని అరెస్టుచేసి, అతనిపై కేసు దాఖలుచేశారు.

రెండవ తేదీన అధికారులు అనంతపురం జిల్లా గుంతకల్‌లోని ఒక దుకాణంపై దాడి జరిపి, 97 బస్తాల పైదా, 47 బస్తాల రవ్వ, 40 టిన్నుల తుషార్ వనస్పతి స్వాధీనం చేసుకున్నారు-వీటి విలువ 33.874 రూపాయలు ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టుచేసి కేసు దాఖలు చేశారు.

పిచ్చి ఆస్పత్రిలో రోగి హత్య

న్యూఢిల్లీ, జనవరి 5— ఇక్కడ ఒక పిచ్చి ఆస్పత్రిలో రోగి, మరొక రోగిని కొట్టి చంపిన ఉదంతం తెలియవచ్చింది.

గింగి అనే రోగి, గీత అనే రోగిని ఒక గొలుసుతో కొట్టినట్టు తెలుస్తున్నది.

పెక్కురంగాలలో ఇండియా అమెరికాల సహకారం

ఢిల్లీపట్ల వాషింగ్టన్ వైఖరి మారిన ఫలితంగా సాధ్యమని అభిజ్ఞవర్గాల భావన

న్యూఢిల్లీ, జనవరి 4— ఇండియాతో పెక్కు ప్రధానమైన రంగాలలో సహకరించాలని అమెరికా ప్రభుత్వం చూచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇండియా పట్ల అమెరికా ఇటీవల తన వైఖరిని మార్చుకొన్నది. ఈ ప్రాంతంలో ఇండియాను అగ్రరాజ్యంగా వాషింగ్టన్ గుర్తించడమే దీనికి కారణమని అనుకుంటున్నారు.

ఇండియాపట్ల అమెరికా వైఖరి అవగాహనాత్మకమైనదని అభిజ్ఞవర్గాల వారు చెబుతున్నారు.

సోవియట్ యూనియన్‌తో సామరస్యానికి అమెరికా ప్రయత్నిస్తున్నందువల్ల మాస్కోలో ఢిల్లీ సంబంధాలు వాటికి పెరుగుతుండడాన్ని అమెరికా వట్టించుకోకపోవడం విశేషనీయవర్గాలవారు చెబుతున్నారు.

పి. ఎల్. 480 విధుల విషయమై ఒప్పందం తర్వాత రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరిగే అవకాశాలు కూడా హెచ్చుగా కానవస్తున్నాయి.

పెట్రోల్ అన్వేషణ, థర్మల్ విద్యుత్ అభివృద్ధి పథకాలు, ఎరువులు, గిడంగులు, ఆహారధాన్యాల మార్కెటింగ్ వంటి విషయాలలో ఇండియా, అమెరికాలమధ్య సహకారానికి ఎక్కువ అవకాశాలు కలవని భావిస్తున్నారు.

ఈ విషయంలో రెండు దేశాల ప్రతినిధుల మధ్య ఈవారం చర్చలు ప్రారంభమైనట్టు తెలుస్తున్నది.

అమెరికాకు ఇండియా సముద్రం ఉత్పత్తులు, పైకిన్సు, విడిభాగాలు మొదలైనవి ఎగుమతి చేయడానికి అవకాశం వుంటుంది.

రైల్వే వైద్యాధికారి బర్తరఫ్

లంచం తీసుకున్నాడన్న ఆరోపణపై

హైదరాబాద్, జనవరి 4— తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చే నిమిత్తం ఇద్దరు రైల్వే ఉద్యోగుల నుంచి 78 రూపాయలు లంచం అంగీకరించిన దక్షిణమధ్య రైల్వే మహబూబ్ నగర్‌లోని అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టరు కె. కృష్ణారావును "వల"ఎక్కి ఎట్టకేలకు పట్టుకున్నారు

డాక్టరు రావు, మరి ముగ్గురు రైల్వే ఉద్యోగుల నుంచి ఎనిమిది రూపాయల నుంచి 22 రూపాయల వరకు తీసుకున్నారట. ప్రయాణం చేయకుండానే ప్రయాణపు అలవెన్స్ ఆయన తీసుకున్నారు.

పై కారణాలచేత ఆయనను ఉద్యోగం నుంచి తొలగించారు.

ఈ కేసును సి బి. బి. పోలీసు అధికారులు దర్యాప్తు చేశారు.

ఇండియాతో సత్సంబంధాలకు కృషి

పాక్ ప్రధాని ప్రకటన

మాస్కో, జనవరి 5— ఇండియాతో సత్సంబంధాల ఏర్పాటు చేసుకొనడానికి బంగ్లాదేశ్‌తో సోదర సంబంధం పెంచుకొనడానికే తాను కృషిచేస్తున్నానని పాకిస్తాన్ ప్రధాని భుట్టో పేర్కొన్నారు

ఇక్కడి ఎయిరు-చిన ఒక సందేశంలో దేశాల సార్వభౌమాధికారాల గురించు, పెత్తనం చెలాయించే ధోరణి తగ్గించడం ప్రాతిపదికగా వుండే శాంతిని తాను కోరుతున్నానని ఆయన అన్నారు.

సర్వీస్ కమిషన్ సభ్యుని రాజీనామా

హైదరాబాద్ జనవరి 5— ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి నిన్న తమ పదవికి రాజీనామా చేశారు.

సర్వీస్ కమిషన్ చెయిర్మన్ పదవికి నియామకంలో తనను విస్మరించినందుకు విరక్తనగా ఆయన రాజీనామా చేసినట్టు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది. ఈయన ఇంతవరకు చెయిర్మన్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ కమిషన్ చెయిర్మన్‌గా శ్రీ భాదర్‌ను నియమించారు.

స్వాతంత్ర్యయోధుల పెన్షన్ వ్యవహారాలు

రాష్ట్ర ప్రభుత్వంచే త్వరలో సలహా సంఘం ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 5— స్వాతంత్ర్య యోధుల పెన్షన్ చెల్లింపుకు సంబంధించిన వ్యవహారాలను చూడడానికి రాష్ట్ర సలహా సంఘం ఒకదానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు హోం మంత్రి సత్యుడు శ్రీ కె. నూర్యనారాయణ చెప్పారు.

వివరాలు అభ్యంకరాగానే ఇలాంటి కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు తమకుహామీ ఇచ్చినట్టు శ్రీనూర్య నారాయణ నిన్న ఇక్కడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అంతకుముందు ఆయన ఈ విషయమై శ్రీ వెంగళరావుకు ఒక వినతిపత్రం సమర్పించారు.

హైదరాబాద్‌లో అనుపమ కళాస్రవంతి వార్షికోత్సవం

హైదరాబాద్, జనవరి 5— అంటనగరాలలోని పాఠశాల సాంస్కృతిక సంస్థ "అనుపమ కళాస్రవంతి" తన మూడవవార్షికోత్సవాలను ఇటీవల ఇక్కడి రవీంద్ర భారతిలో జరుపుకున్నది.

ఈ ఉత్సవాలకు మంత్రి శ్రీ దేవాసంపత్ రావు అధ్యక్షత వహించారు. ప్రముఖ పర్యాటక శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి సంస్థ ప్రచురించిన విశేష సంచికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా "కెరటాలు" పాటకాన్ని శ్రీ రోహిణీ కుమార్ దర్శకత్వంలో సంస్థ ప్రదర్శించింది. ఇందులో శ్రీ అదిరాజు సత్యనారాయణ, శ్రీ పులివర్తి కృష్ణమూర్తి, శ్రీ భాస్కేశ్వరరావు, శ్రీమతి మీనాక్షిమూరి మొదలగు వారు పాల్గొన్నారు.

జి. డి. నాయుడు మృతికి ముఖ్యమంత్రి సంతాపం

హైదరాబాదు, జనవరి 5— శ్రీ జి. డి నాయుడు మృతి పారిశ్రామిక ప్రపంచానికి తీవ్రనష్టమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అభివర్ణించారు.

శ్రీ నాయుడు మృతికి సంతాప సందేశం పంపుతూ, శ్రీ నాయుడు దానశీలి, సంఘ సేవకుడనీ, చౌకగా గృహాల నిర్మాణానికి ఆయన కనిపెట్టిన పద్ధతి ప్రజలను ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు.

మార్చి అసెంబ్లీ సమావేశంలో సమగ్ర విద్యా బిల్లు

హైదరాబాద్, జనవరి 5— సమగ్ర విద్యా బిల్లును మార్చిలో జరుగనున్న అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్టు తెలియవచ్చింది.

అగ్నిప్రమాద కారణాలపై క్షుణ్ణంగా దర్యాప్తు

కలకత్తాలో బ్యాంకు దహనం సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, జనవరి 5—

ఇది సామాన్యమైన అగ్నిప్రమాదం కాదని, తగులబడిన బ్యాంకు భవనంలో ప్రేలుడు పదార్థాలు వున్నట్టుగా ప్రాథమిక వార్తలు సూచిస్తున్నాయని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రాయ్ నేడు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చవాన్‌తో చెప్పారు

మెట్రోపాలిటన్ సిటీలో ఇంతవరకూకని విని ఎరుగనంతటి ఈ ఘోర అగ్నిప్రమాదాన్ని గురించి కలకత్తా విమానాశ్రయంవద్ద శ్రీ చవాన్‌ను కలుసుకొని శ్రీ రాయ్ వివరించారు. అగ్నిప్రమాద కారణాలను కచ్చితంగా నేందుకు "క్షుణ్ణంగా విచారణ" జరపడానికి ఉత్తర్వులుచేయడం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

గస్తీ తిరుగుతున్న ఒక పోలీసు కానిస్టేబిల్ బ్యాంకు భవనంలో అగ్నిజ్వాలలు చూసి మొట్టమొదట సమాచారం అందజేశాడని శ్రీ రాయ్ చెప్పారు.

"రికార్డులు పూర్తిగా దగ్ధం"

సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ వెల్లడి

తమ బ్యాంకికి సంబంధించిన రికార్డులన్నీ నిన్నటి అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయని, అప్పాంట్లు వున్నవారి సమాచారం వింతకాదు, మాత్రలేవని, అయితే కతిపయలక్షలమంది కొన్ని రికార్డులైన దొరకగలవని తాము ఆశిస్తున్నామని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైయిర్మన్ శ్రీ బి. ఎస్. ఆదార్‌కర్ నేడిక్కడ చెప్పారు.

ఢిల్లీనుంచి పుణాయియా వెడుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ కొద్దిసేపు ఇక్కడ ఆగినప్పుడు శ్రీ ఆదార్‌కర్ ఆయనను కలుసుకొని అగ్నిప్రమాదాన్ని గురించి వివరాలు తెలియజేశారు.

అనంతరం శ్రీ ఆదార్‌కర్ విలేకరులతో మాట్లాడుతూ, కొద్ది రోజులలోపే తమ బాధ్యతలతో ఏ విధంగా వ్యవహరించవలసిందీ నిర్ణయించడం జరుగుతుందని చెప్పారు

ప్యాన్ బుక్కులను, లగేజి గురించి సాక్ష్యాన్ని చూపే పేపర్స్ బ్యాంకు కాగితాలను సోమవారంనుంచి 500 రూపాయల వరకు తాత్కాలికంగా చెల్లింపజేయడం మొదలుపెట్టడానికి బ్యాంకు చేసిన ఏర్పాట్లను శ్రీ చవాన్ హర్షించారని అయన తెలియజేశారు. సామాన్యంగా పునర్మతిరిగితికి చెందివుండే ఈ కాగితాలు ఇబ్బందులు ఇందువల్ల కొంత తీరడానికి అవకాశం వుంటుందని ఆయన చెప్పారు.

బ్యాంకు కరెన్సీ రిజర్వుబ్యాంకు కరెన్సీ చెస్ట్‌లు "పైర్‌ప్రూఫ్" చేసిన "స్ట్రాంగ్ రూమ్"లో వున్నాయని, లాకర్సు కూడా క్షేమంగా వున్నాయని శ్రీ ఆదార్‌కర్ ధ్రువీకరించారు.

"మైక్రో ఫిల్మ్ రికార్డులను" గురించి ఆందోళనచెందేటట్టుగా ఈ అగ్నిప్రమాదం బ్యాంకులవారికి కనుమిన్పు కాగలదని ఆయన అన్నారు.

స్టాండర్డ్ వస్త్రాల ధర హెచ్చింపు

కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 4— స్టాండర్డ్ వస్త్రాల ధర పెంచడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది

వస్త్రాల ఉత్పత్తి రెట్టింపు చేయాలని మిల్లులను కోరాలని కూడా ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ధర ఎంత పెంచాలన్నది ఇంకా నిర్ణయించనప్పటికీ మిల్లు యజమానులు పెంచమని కోరే ధరకంటే తక్కువగా వుండవచ్చు.

నేడిక్కడి జరిగిన రాజకీయ వ్యవహారాలు. ఆర్థిక విధాన నిర్ణాయక కమిటీల సంయుక్త సమావేశంలో ఈ నిర్ణయం చేశారు.

తిరుపతి మున్సిపాల్టీ రద్దు : స్పెషలాఫీసర్ నియామకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, జనవరి 5— తిరుపతి మునిసిపల్ కమిషనర్ శ్రీ వై. వి. సుబ్బారావును మునిసిపాలిటీకి స్పెషలాఫీసరుగా ఒకటి మిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 2న తంతి ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది

అయిన మునిసిపాలిటి స్పెషలాఫీసరీ పదవి బాధ్యతలను స్వీకరించారు.

శ్రీ సుబ్బారావు మొన్న ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీగా వున్నప్పటికీ ఈ మునిసిపాలిటీ ఆదాయాన్ని ఇతర మునిసిపాలిటీల ఆదాయంతో పోలిచూస్తే ఏమీ వల్లనపని అన్నట్టుగా ఉన్నదని తెలిపారు. 10 లక్షలు పోనోదేవు పన్నుద్వారా రు 12 లక్షలు దినికి ఆదాయం వస్తుందని అన్నారు. అయితే, వ్యయంకూడా అపరిమితంగా వుంటుందని ఆయన పేర్కొన్నారు. మునిసిపాలిటీ చేపట్టే భారీ పథకాలగురించి శ్రీ సుబ్బారావు ప్రస్తావించి, మునిసిపాలిటీ ఈ బిట్టల కాకి దీని తీసుకొనేందుకై అన్నప్పుడు, లే పెన్సు దుమములను పెంచడానికి విధించినట్టు తెలియచేశారు.

స్పెషలాఫీసర్ పాలన కొనసాగే కాలంలో తాను ఎటువంటి పొరపాటుకుంచి వృత్తి పన్ను పనులు చేయాలన్న ఉద్దేశంలో వున్నట్టు తెలిపారు.

ఈ ఏర్పాటువల్ల మునిసిపాలిటీ ఆదాయం ఇతోధికంగా పెరగడానికి మునిసిపాలిటీ చేపట్టిన పథకాలు అమలు జరిగిగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

పాకిస్తాన్‌లో ఫ్రెంచి మిరాజ్ ఫైటర్ల ఫ్యాక్టరీ

పారిస్‌లో ప్రభుత్వ వర్గాల వెలడి

పారిస్, జనవరి 4— పాకిస్తాన్‌లో ఫ్రెంచ్ మిరాజ్ జెట్ ఫైటర్ విమానాలను తయారు చేయడానికి ఆ దేశంతో ఒక ఒప్పందం కుదరగలదని ప్రాప్తి ఆశిస్తున్నదని ప్రభుత్వ, పారిశ్రామిక వర్గాలవారు చెప్పారు.

పాకిస్తాన్ సాయుధ దళాల పునర్నిర్మాణంలో పాకిస్తాన్‌కు కొద్దిదాలను ఫ్రెంచి ప్రభుత్వం కోరుతున్నది. ఎత్తిమాసియా. అగ్నేయాసియా ప్రాంతాలకు ఫ్రెంచి ఆయుధాలు సరఫరా చేయడానికి పాకిస్తాన్‌ను ఉపయోగించుకోవాలని ప్రాప్తు భావిస్తున్నది.

ఫ్రెంచి ఆయుధాలను భారీగా కొనుగోలు చేస్తున్న దేశాలలో పాకిస్తాన్ ఒకటి పాకిస్తాన్‌కు ప్రాప్తు ఈనెలకి జలాంతర్గాములు. మిరాజ్ జెట్ విమానాలు, హెలికాప్టర్లు, టాంకులు, మిస్సైల్స్, ఇతర ఆయుధ సామగ్రి సరఫరా చేసింది.

ఈ కొత్త ఒప్పందం క్రింద విడిభాగాలను తయారుచేసి పాకిస్తాన్‌కు పంపుతారు పాకిస్తాన్‌లో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత ఆ విడిభాగాలను కూడా పాకిస్తాన్‌లోనే తయారుచేస్తారు.

"భాషా పత్రికలకు సబ్సిడీ ఇవ్వాలి"

ప్రధానికి ఎనిమిది మంది ఎం.పి.ల విజ్ఞప్తి

కటక్, జనవరి 4— పెరిగిన ఉత్పత్తి ఖర్చులను ఎదుర్కొనడానికి భాషా పత్రికలకు తగిన సబ్సిడీ ఇవ్వాలని శ్రీ సమర్ గుహా, శ్రీ ఎం ఆర్. దందవతె, శ్రీ జ్యోతిర్మయి బసులతో సహా ఎనిమిదిమంది పార్లమెంటు సభ్యులు ప్రధాన మంత్రిని కోరారు.

ప్రధానికి వ్రాసిన లేఖలో, ఆ లేఖ కాపీని నిన్న ఇక్కడి విడుదల చేశారు దేశంలో తీవ్ర న్యూస్‌ప్రింట్ కొరతవల్ల ధరల పెరుగుదలవల్ల పెద్ద పత్రికలు పుటల సంఖ్య తగ్గించి, ధరలు పెంచిన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకొచ్చారు.

భాషా దిన పత్రికలు, వార పత్రికలు, తమ సర్క్యులేషన్ పెంచుకోలేక పోతున్నాయని దాని ఫలితంగా, భాషా పత్రికలు పదివే గ్రామాలలోనూ, చిన్నచిన్న పట్టణాలలోను వున్న లక్షలాది ప్రజలు వార్తలకు, వ్యాఖ్యలకు ముఖం వాచిపోతున్నారనీ, ఇది ప్రజాస్వామ్యానికి గొప్ప ప్రమాదమని ఆ లేఖలో వారు పేర్కొన్నారు.

"పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సరఫరా చేయక పోవచ్చు"

శ్రీ టి. ఎన్. కౌల్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 4— పాకిస్తాన్‌కు అమెరికా తిరిగి ఆయుధాల సరఫరా చేయకపోవచ్చునని వాషింగ్టన్‌లో అమెరికా రాయబారి శ్రీ టి ఎన్. కౌల్ చెప్పారు.

ఇండియా పట్ల అమెరికా వైఖరి ఇటీవల కాలంలో గణనీయంగా మారినదని కౌల్ అన్నారు. ఇండియా-అమెరికాల మధ్యగల ప్రధానమైన చిక్కులు తొలగిపోయిన పక్ష, రానున్న నెలలలో ఇండో-అమెరికా సంబంధాలు గణనీయంగా అభివృద్ధి చెందగలవని తాను ఆశిస్తున్నట్టు శ్రీ కౌల్ వెల్లడించాడు

వచ్చే ఆదివారంనాడు శ్రీ కౌల్ వాషింగ్టన్ పయనం

వాషింగ్టన్ నగరి భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ వచ్చే ఆదివారంనాడు తిరిగి వాషింగ్టన్ వెడుతున్నారు. శ్రీ కౌల్ డిసెంబర్ మధ్య నుంచి ఇండియాలోనే వున్నారు. ఇండో-అమెరికా సంబంధాల గురించి ఆయన భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపారు.

విదేశాలలోని భారతీయుల స్థిరాస్తులపై రిజర్వు బ్యాంకి ఆంక్షలు

బొంబాయి, జనవరి 4— ఇండియాలో వుండున్న బాధ్యతగాని, పంపకగాని, రిజిస్టరయిన కంపెనీగాని, ఇండియాలో వున్న కంపెనీగాని, రిజర్వు బ్యాంకు అనుమతి లేకుండా విదేశాలలోగల స్థిరాస్తులను కొనడంగాని, కొంటి వుండడంగాని, బదిలీగాని, అమ్మకంగాని చేయరాదు.

1973 విదేశీ మారకద్రవ్య చట్టం క్రింద విదేశీయులుగాని, కంపెనీలుగాని ఆస్తులు కలిగివుండడంపై విధించిన ఆంక్షలతోపాటు, పై ఆంక్షలు విధించారు. ఈచట్టం జనవరి మొదటి తేదీనుంచి అమలుజరుగుతున్నది.

అయితే అయిదు సంవత్సరాలకు మించకుండా స్థిరాస్తులను లీజుకు తీసుకునేందుకు రిజర్వుబ్యాంకు అనుమతి అవసరంలేదు.

యు. పి. ఎన్నికలలో సర్దుబాట్లు

డాక్టర్ ఎస్. డి. శర్మ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 4— ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, మణిపూర్‌లలో కమ్యూనిస్టు పార్టీతో సీట్ల సర్దుబాట్లకు కాంగ్రెసు పార్

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

భారతీయ నవలపై ఇంగ్లీషుభాష ప్రభావం

డియర్ ప్రొఫెసర్ క్లార్క్,

మీరు ఎన్నడూ కలుసుకోని వ్యక్తి నుంచి వచ్చే ఈ లేఖ మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు. కాని, మీరు ఎడిట్ చేసినదే "ది నావెల్ ఇన్ ఇండియా" అన్న పుస్తకం ద్వారా మీరు నాకు పరిచితులే. మీరు ఆ పుస్తకం ఎడిటర్ మాత్రమే కాదు. దాన్లోని అత్యుత్తమమైన అధ్యాయాలను కూడా మీరే రచించారు. అంతేకాక, ఈ గ్రంథానికి ప్రతిభావంతమైన పరిచయం వ్రాసిందికూడా మీరే.

దాదాపాలం క్రితం 90 నెలలక్రితం నా "ఆంధ్రజ్యోతి" పత్రికాధిపతులు నాకు పనిమీద వంపించారు. దాన్ని వెంటనే తదేకంగా చదివాను. దాన్ని వెంటనే తదేకంగా చదివాను. దాదాపు దానికి తీసుకున్నారు. ఆ పుస్తకాన్ని ఆయన కివ్వడం నాకిష్టంలేక పోయినా, ఆయనవద్దలేదు. ఆ పుస్తకాన్ని తీసుకున్న తరువాత ఆయన ప్రభుత్వాధికారి కావడంవల్ల—అదిరి అయ్యారు. దాదాపు ఉత్తరాలు వ్రాసిన తరువాత, ఆ పుస్తకం మన్నన తిరిగి వచ్చేటికి వచ్చింది. ఈ పుస్తకాన్ని సమీక్షించడం చాలా అవసరమైనది. ఆ పుస్తకాన్ని ఇస్తుంది సమీక్షించిన, "ఆంధ్రజ్యోతి" ప్రచురిస్తుందా? మీ ప్రచురణకర్తలు ఇంత అవసరమైన ఆ సమీక్షను ఎలా విస్తరిస్తారా? ఏమో.

ఇంత అవసరం జరిగేందుకు క్షమాపణగానే ఈ లేఖ వ్రాస్తున్నాను. మీ పుస్తక ప్రచురణకు ముందు మీరు ఈ ప్రసంగాన్ని వదిలిపెట్టి వెళ్ళారని నాకు తెలుసు. కాని, మీ ప్రచురణకర్తలు దాన్ని ఎలాగైనా మీకు అందజేయగలరని ఆశిస్తున్నాను.

సరే. అసలు మీ పుస్తకమంటే నాకు అంత ఆసక్తి కలగడానికి కారణం చెప్పమంటారా? విశేషమే. మీ పుస్తకంలో తెలుగు నవలపై అధ్యయనంలేదు. భారతదేశంలోని అన్ని భాషలలో కూడా నవలల అభివృద్ధి దాదాపు ఒకే పద్ధతిలో జరిగినందువల్ల మీ పుస్తకం మొత్తంపై భారతీయ నవలలన్నింటికీ వర్తిస్తుంది. బెంగాలీ, మరాఠీ, హిందీ, ఉర్దూ, తమిళం, మళయాళం నవలలపై మీరు చేసిన వ్యాఖ్యలు తెలుగు నవలకు కూడా వర్తిస్తాయి. అందువల్ల, తెలుగువారైనవారు మాకు మీపట్ల అసంతృప్తి లేదు.

మీరు, మీతోటి రచయితలు ఈ గ్రంథంలో పేర్కొన్నట్టు, భారతదేశంలోని వివిధ భాషలలోను గద్య రచనపై ఇంగ్లీషు భాషాప్రభావం అపారమైనది. ఆ ప్రభావం లేకపోతే, మాకు ఇప్పటి ఆధునిక గద్య రచనావిధానమే వుండేదికాదు; నవల, కథానిక, జీవిత చరిత్ర, అత్మకథ, చరిత్రవంటి సాహిత్య కాలనైనా వుండేవికావు. అయినా, మా నవలాకారులు, సంప్రదాయవాదులు ఇంగ్లీషుపై కక్షతో దూరమైనే వున్నారు దాన్ని విసర్జించాలని వారి వుద్దేశ్యం. మా గాంధీజీ కూడా దానికి వ్యతిరేకంగా ఉద్యమం నడపడం చాలా విచారకరం. అయినా, మా దేశంలో ఇంగ్లీషు భాష వుంటుంది; అది మమ్మల్ని ప్రభావితులను చేస్తూనే వుంటుంది. ప్రసంగాన్ని వీక్షించడానికి అదే మాకు ప్రధాన సాధనంగా వున్నది; ఇకముందు కూడా వుంటుంది.

మీరు, మీతోటి రచయితలు చెప్పేవరకు భారతీయ భాషలలోని నవలలకు మౌలికమైన స్ఫూర్తినిచ్చింది అంతగా చెప్పుకోదగిన రష్యన్ నవలా, ఫ్రెంచి నవలా కాదు. ఇంగ్లీషు నవలే అని మీ అభిప్రాయం రూపిలుంది. అన్నట్టు, మీరు నా ప్రసంగం విన్నారా? బహుశా వినివుండరు. ఎందువల్లనంటే, విజయవాడ రేడియో కేంద్రం ప్రసార శక్తి స్వల్పమైనది. ఆలిండియా రేడియో ప్రచురిస్తున్న "ఆకాశవాణి" పత్రికను మీరు చూచే అవకాశాలు కూడా స్వల్పమే. అందువల్లనే ఈ లేఖ వ్రాస్తున్నాను.

అయితే, ముందుగా నేను మీకు, మీ ప్రచురణ కర్తలకు ఒక క్షమాపణ చెప్పుకోవాలి. నా ప్రసంగం విన్నవారిలో ఒకరు వెంటనే మీ పుస్తకాన్ని నావద్దనుంచి చదువుకోవడానికి తీసుకున్నారు. ఆ పుస్తకాన్ని ఆయన కివ్వడం నాకిష్టంలేక పోయినా, ఆయనవద్దలేదు. ఆ పుస్తకాన్ని ఆయన తీసుకున్న తరువాత ఆయన ప్రభుత్వాధికారి కావడంవల్ల—అదిరి అయ్యారు. దాదాపు ఉత్తరాలు వ్రాసిన తరువాత, ఆ పుస్తకం మన్నన తిరిగి వచ్చేటికి వచ్చింది. ఈ పుస్తకాన్ని సమీక్షించడం చాలా అవసరమైనది. ఆ పుస్తకాన్ని ఇస్తుంది సమీక్షించిన, "ఆంధ్రజ్యోతి" ప్రచురిస్తుందా? మీ ప్రచురణకర్తలు ఇంత అవసరమైన ఆ సమీక్షను ఎలా విస్తరిస్తారా? ఏమో.

ఇంత అవసరం జరిగేందుకు క్షమాపణగానే ఈ లేఖ వ్రాస్తున్నాను. మీ పుస్తకం

నూతన దృక్పథంతో స్వాతంత్ర్యోద్యమ చరిత్ర

భారతీయ చరిత్రకారులలో చాలామంది డాక్టర్ తారాచంద్‌ది అగ్రస్థానం. ఆయన వంశచరిత్ర జాతీయవాది కాదు. నిజానికి, అది ప్రాంతీయతత్వమైనా, మతతత్వమైనా, వేరేతనత్వమైనా ఆయన ఏవగించుకుంటారు. విజ్ఞానం ఎక్కడనుంచి లభించినా, దాన్ని గ్రహించి, అభ్యుదయకరమైన ఏ పోకడ తలయెత్తినా దాన్ని స్వీకరిస్తూ ప్రపంచ సంస్కృతికి, నాగరికతకు తాను చేయవలసిన దోహదం చేస్తూ భారతదేశం పురోగమించాలని ఆయన ఆకాంక్షించారు. చరిత్ర పట్ల ఆయన వైఖరి కూడా ఆయనలోని ఈ విశాల, ఉదార దృక్పథానికి అనుగుణంగానే వున్నది.

ఆయన దృష్టిలో ఆయా రాజవంశాల అభ్యుదాన పతనాలకు ప్రాధాన్యంలేదు: ఒక జాతి జీవితానికి రూపురేఖలు దిద్దే సాంఘిక, ఆర్థిక శక్తులకు, ఆలోచనలకు, అదర్శాలనే ఆయన విలువ నిస్తారు. పైగా, తాను నమ్మిన నిజాన్ని చెప్పడానికి ఆయన వెనుదీయరు. అది ఇతరులకు ఎంతగా దాదాకరమైనా ఆయన సందేహించరు. ఆయనను మైనారిటీ అనుకూలవాది నిందించినా, మరాఠీ వ్యతిరేకి అని తెగనాడినా ఆయన దాన్ని పట్టించుకోరు. ఆయనను పృష్టపైన, మనోధరమైన శైలి పుట్టుక.

డాక్టర్ తారాచందులోని ఈ ప్రత్యేక గుణగణాలన్ని ఆయన వ్రాసిన "హిస్టరీ ఆఫ్ ది ఫ్రీడమ్ మూవ్‌మెంట్ ఇన్ ఇండియా"లో వున్నాయి. దీని మొదటి సంపుటం కొన్ని సంవత్సరాల క్రితం ప్రచురితమయి నప్పుడు దాన్ని గురించి మన వార్తా మీడియాలో కూడా తీవ్ర విమర్శలు వచ్చాయి. అది మహాదాస్త్రులకు వ్యతిరేకమని మహాదాస్త్రులు బెంగాలీలకు వ్యతిరేకమని బెంగాలీలు హిందువులకు వ్యతిరేకమని ఇలా పలు విధాలుగా దీన్ని అపవాదు పట్టారు. భారతీయ చరిత్రకారులవలెనే డాక్టర్ తారాచంద్ ఆత్మాశ్రయ పరివర్తన గురించి పేజీలు పాడు చేయడం దేనికి? మన స్వాతంత్ర్యోద్యమంలో ప్రత్యక్షంగా సంబంధం లేని ప్రపంచ పరిణామాలను గురించి వీటిలో చర్చించవలసిన అవసరం ఎందుకు?

ఇలాంటి విమర్శలు రాగలవని ముందుగా ఊహించడంవల్లనే వాటికి డాక్టర్ తారాచంద్ ముందుగానే సమాధానం చెప్పారు.

"చరిత్ర రచన అంటే కేవలం రాజకీయరంగంలో జరిగిన పరిణామాలను ఏకరువు పెట్టడం కాదు. ఆనాటి ఎరుపర్ల పిదుపుమైన శిక్షలు, నాటి ఆలోచనాధోరణులు మొదలైనవాటిని గురించి తెలిపే చరిత్ర, ప్రపంచ పరిణామాలు, బ్రిటన్‌లోను, ఇండియాలోను మారుతున్న పరిస్థితుల దృష్ట్యానే ఈ చరిత్రను మనం అర్థం చేసుకోగలం. ప్రపంచం, బ్రిటన్, భారత దేశాలలో జరిగిన పరిణామాల పరిణామే ఈ భారత స్వాతంత్ర్యోద్యమం."

ఈ దృక్పథంవల్లనే డాక్టర్ తారాచంద్ చరిత్రను ప్రత్యేకత, విశిష్టత చేకూరాయి. "ది పిలగ్రిమ్స్ బ్యాక్‌గ్రౌండ్" అన్న అధ్యాయంలో కొన్ని ప్రతిభావంతమైన పేరాలు వున్నాయి.

"ఎందెమ్మిదవ శతాబ్దంలో భారత దేశంలో జరిగిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతికమైన మార్పుల పరిణామాలు ఆసక్తికరమైనవి. సాంఘిక పరిధాలు సడలిపోయాయి. కాని, మతాలమధ్య సంబంధాలు మాత్రం అధ్వాన్నమైనాయి. పాతకాలపు పాలకవర్గం తుడిచిపెట్టబడింది, లేదా శక్తి విహీనం చేయబడింది.

"బ్రిటిష్‌వారి సృష్టియైన మధ్యతరగతిలో మూడు శాఖలున్నాయి-వ్యవసాయిక, పారిశ్రామిక, ఉద్యోగి శాఖలు. వీటిలో చాలా అంచెలున్నాయి. అయినా, ఈ శాఖలే భారతీయ సమాజంలో ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. ప్రతి శాఖకు స్వీయ ప్రయోజనాలున్నాయి. వీటిలో జాతీయవాదం, దేశభక్తి పెరుగుతున్నాయి. ఈ వర్గం ప్రత్యేకంగా ఏ కులానికి చెందినదికాదు. అయితే, దీనిలోని శాఖలు మాత్రం కుల, మత విభేదాలను పాటించాయి.

"ఆలోచనలను, సంస్కృతిలోను పాశ్చాత్య ధోరణి పరిగణనీయంగా వుంది. దాని ఫలితాలు విభిన్నమైనవి. ఉన్నత విద్యావంతులైనవారు శాస్త్రీయమైన, విమర్శనాత్మకమైన దృక్పథాన్ని, పద్ధతులను అలవరచుకున్నారు.

"కొందరు భారతీయ తత్వవేత్తలు, శాస్త్రవేత్తలు, సాహితీవేత్తలు పాశ్చాత్య దేశాలలోని అయా రంగాలలోని ప్రముఖులైన వారితో సమానమైన భావాలను అలవరచుకున్నారు. కాని, విశ్వవిద్యాలయాలలో శిక్షణ పొందినవారు కూడా చాలామందికి మూఢ విశ్వాసాలు వున్నాయి. వీరిలో చాలా మందికి ద్వంద్వ వ్యక్తిత్వాలు. ఇంటి వద్ద సంప్రదాయాలను గౌరవిస్తారు. బయటికి వెడితే ఆధునికులవలె వ్యవహరిస్తారు."

మన స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో అలాంటి నిన్నటి సత్యాలు లేకపోతే, అలాంటి అభిప్రాయాలు కలవారికి చరిత్ర అంటేనే తెలియదన్నమాట.

అంటే డాక్టర్ తారాచంద్ వ్రాసినదంతా పరిపూర్ణమని, ఆయన వ్రాసిన ప్రతి అక్షరం తాను ఏకీభవించాలని దీని తాత్పర్యం కాదు. మన సంకుచిత జాతీయవాదులకు, సనాతనవాదులకు కనువిప్పు కలిగించాలని ప్రయత్నించడమే ఆయన గ్రంథంలోని ప్రత్యేకత. ఆయన ఎన్నుకున్న ఇతివృత్తం గొప్పది. కాగా ఆయన సాధించినది కూడా ఘనవిజయమే.



"జీవితరంగం"లో రంగారావు

జీవితరంగం

రామశాస్త్రి మీనుపరికి-మనసులు గారద్వాయ గోపీ చీర కొనివ్వాడని అది తప్పని రామశాస్త్రి మనసులుగారి ముందు మొర పెట్టుకున్నాడు. గోపి ఇంటికిరాగానే నిలదీశాడు మనసులు.

"చిరిగిన చీరకొనుంటే కొనివ్వా: అది తప్పా" అన్నాడు మనసులు కొడుకు గోపి.

"ఎవర్ని అడిగి చేశావూ నువ్వావని?" అన్నాడు మనసులు

"మంచి పని చెయ్యడానికి కూడా మీ పర్మిషన్ పొందాలని రెలియదు" అని అహంకారంగా సమాధానం చెప్పాడు గోపి.

డార్లింగ్ ప్రొడక్షన్స్ శ్రీ పి. డి. ప్రసాద్ దర్శకత్వంలో నిర్మిస్తున్న సంచలనాత్మక చిత్రం "జీవితరంగం"లో ఒక సన్నివేశం.

కుమారి ప్రేమలత, ఎస్. వి. రంగారావు, శరం, గుమ్మడి, సావిత్రి, రావు గోపాలరావు మున్నగువారు ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు.

మాటలు: రాజశ్రీ, సంగీతం: రాజేశ్వరరావు, కెమెరా: సుభదేవ్, దర్శకత్వం: పి. డి. ప్రసాద్, నిర్మాత: జి. నాగేశ్వరరావు, లక్ష్మీ ఫిలింస్ విడుదల.

చిత్రసమీక్ష :

సౌదాగర్

తారాచంద్ ఒర్జాత్యా నిర్మించిన ఈచిత్రం జీవితంలోని నగ్నసత్యాల ప్రతిబింబం: ఒకరిని ప్రేమించి, మరొకరిని వంచించి విషాద మనోరథుడైన ఒక యువకుని విచిత్ర ప్రేమగాథ: బెంగాల్ గ్రామీణ జీవిత దర్పణంగా దర్శకుడు సుధీంద్రరాయ్ నిర్మించిన మరొక మహోజ్వల రంగుల కావ్యఖండం.

జాటిబెల్లా రసాన్వితీసి, మాజబీ అనే దాల చిత్రంలువుకిచ్చి ఆమె తయారుచేసిన జాటిబెల్లాన్ని అమ్ముకుని జీవిస్తుంటాడు మోతీ. అందగాడు, పొడగరి. మోతీకి పూలు దానమిద మనసుకలిగి ఆమె వాన్నాతో మాట్లాడగా అయిదు వందల రూపాయల మెహర్ ఇచ్చి పెళ్ళి చేసుకోమంటాడు. ఎక్కడా అప్పు దొరకని పరిస్థితిలో ఎవరో ఇచ్చిన బలహీనవల్ల మోతీ మాజబీని పెళ్ళి చేసుకొని జాటిబెల్లం తయారుచేసినందుకు ఆమెకివ్వవలసిన సగమొత్తం కూడా ఇవ్వకుండా నానా రంకలాడిపి అయిదువందలు పోగుచేస్తాడు. మాజబీ అసాధ్యవంతురాలని విజాకులిచ్చి పూలబానను పెళ్ళి చేసుకుంటాడు.

పూలబానకు జాటిబెల్లం తయారు చేయడం చేతకాదు. మార్కెట్లో మోతీకున్న మంచిపేరు కాస్తా పోతుంది ఆ తర్వాత ఏం జరిగిందో చిత్రం చూడాలి తప్పకుండా!

నడవడానికి ఏదోలాగున్న ఈ కథను సెట్లో పనిలేకుండా ఎక్కడా పిసుగు పుట్టకుండా చిత్రాన్ని బొట్‌పోర్‌లో నిర్మించి నిర్మాత, దర్శకులు కృతకృత్యులయ్యారు.

మోతీగా అమితాబ్‌బచ్చన్, మాజబీగా నూతన్, పూలబానగా పద్మాఖన్నాలు గ్లామర్ లేకుండా వాస్తవానికి అతి సన్నిహితమైన పై పాత్రలలో అద్భుతంగా నటించారు.

రవీంద్ర జైన్ సంగీతం. పాటలు చాలా బాగున్నాయి. రాజశ్రీ ఎక్కువ (పై) లిమిటెడ్‌వారు విడుదలచేశారు.

—కె.

"ప్రేమలు — పెళ్ళిళ్ళు"లో నాగేశ్వరరావు, శారద

చలన చిత్రంగా రూపొందుతున్న చలం "మైదానం"

సుప్రసిద్ధ రచయిత, సంఘ సంస్కర్త శ్రీ గుడిపాటి వెంకటాచలం రచనలలో కెల్లా అత్యుత్తమమైన "మైదానం" నవలను ప్రముఖ దర్శకుడు, నిర్మాత శ్రీ చిక్కంతల రామకృష్ణ ఆర్టు మూవీస్ బ్యానర్ పై చలన చిత్రంగా రూపొందించడానికి సన్నాహాలు పూర్తికావించుకొని డిసెంబర్ ఎనిమిదవ తేదీ సాయంకాలం ఆరు గంటలకు కాస్ట్యూమ్స్‌తో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్రంలోని ముఖ్యపాత్రలను పోషిస్తున్న నూతన నటీనటులు కుమారి మమత, దయానంద్, హరిప్రసాద్‌లతో పాటు, చిత్ర సాంకేతిక నిపుణులుకూడా పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. చిత్ర పరిక్రమలోని పలువురు ప్రముఖులు పూజా మహోత్సవానికి వచ్చి, చిత్ర నిర్మాత, దర్శకుడైన శ్రీ వైకుంఠరామకృష్ణను అభినందించారు.

"సంసారం — సాగరం"లో సత్యనారాయణ

వహించిన ఈ చిత్రంపొడవునా వదహారణాల తెలుగువాడి దర్శకత్వపు పోకడలు కొట్టవచ్చినట్లు కనబడతాయి. క్లైమాక్స్‌లో కథదగ్గర కొంచెం జాగ్రత్త చూపితే చిత్రం ఇంకా బాగుండేది.

బాలకృష్ణా మూవీస్ (మద్రాసు) సంస్థ కింద ఆర్. వి. వెంకటేశ్వర్లు, వి. సుశీలాదేవి సంయుక్తంగా నిర్మించిన ఈ హిందీ కలర్ చిత్రం హక్కులు ఆంధ్రలో రమా పిలింస్‌వారివి.

—కె.



ఫణిమాధవి కంబైన్స్‌వారి చిత్రంలో కొత్తవిలన్ రవికుమార్

సినీనటి శ్రీమతి జమునకు, నిర్మాత యు. విశ్వేశ్వరరావుకు ఢిల్లీలో తెలుగు ఫిలిం సొసైటీవారు జరిపిన సన్మానంలో ప్రసంగిస్తున్న పార్లమెంటు సభ్యులు శ్రీ కోట పున్నయ్య. సభాధ్యక్షులు డాక్టర్ సరోజినీ మహిషిని కూడా ఫొటోలో చూడవచ్చు

"బడిగంటలు" చిత్రంలో కొత్తనటుడు ఎస్. వి. బి. వి. ప్రసాదరావు

యాదోంకి బారాత్

తన తలిదండ్రులను హత్యచేసిన హంతకులకోసం, చిన్ననాడే పారిపోయిన తమ్ముళ్ళు ఇద్దరికోసం గాలిస్తూ జేబుదొంగగా జీవిస్తున్న శంకర్-చివరకు హంతకుడు తన యజమాని వజలేనని తెలుసుకొని ఎం చేశాడు?

ధర్మేంద్ర, విజయఅరోరా, కొత్తనటుడు తరక్ జీనత్ అమన్, కొత్తనటి ఆమిక సంతానా, మాలాడ్, సీతూసింగ్, జలాల్ ఆఘా మొన్నగువారితో నిర్వర్ జావేరీ దర్శక నిర్మాత నసీర్ హుసేన్ భారీ ఎత్తు ఈస్‌మన్ కలర్‌లో నిర్మించిన క్రయిం, సస్పెన్స్, థ్రిల్స్, పైటింగ్, రొమాంటిక్ చిత్రం ఇది. ఆర్. డి. బర్మన్ సంగీత దర్శకుడు. విడుదలైన ప్రతి కేంద్రంలోను విజయదుందుభిమ్రోగిస్తున్న ఈ చిత్రాన్ని విజయవాడ శ్రీ వెంకటేశ్వర (ఏ సి.)లోను ఇతర కేంద్రాలలోను రామకృష్ణా ఫిలిమ్స్ వారు జనవరి 11న విడుదల చేస్తున్నారు.

విజయవాడలో నేటి సినిమాలు

విజయా	:	పవిత్ర కుటుంబం
అలంకార్	:	తీన్‌చోర్
ఉర్వశి	:	దాదీ
మేనక	:	అభిమానవంతులు
వెంకటేశ్వర	:	హిఫాజత్
నవరంగ్	:	Hannibal Brooks
వినోదా	:	గీత
జైహింద్	:	చేపుడు చేసిన మనుషులు
లక్ష్మి	:	వాడే-వీడు
దుర్గాకళామందిరం	:	గంగ-మంగ
రామా	:	మీనా
మారుతీ	:	మరపురానిమనిషి
రాజకుమారి	:	డాక్టర్ బాబు
సరస్వతి	:	చిక్కుడుదొరకడు
శ్రీనివాస	:	జోషిలా
దుర్గామహల్	:	మాయదారి పుల్లగాడు
కనకదుర్గ	:	బ్లాక్ మెయిల్
లీలామహల్	:	మీనా
నేడుమహల్	:	ఆలమ్ ఆరా
అప్సర	:	దసరా బుల్లోడు

చిత్రసమీక్ష :

తీన్‌చోర్

దొంగ — దొంగల్లో అందరూ చెడ్డవాళ్లం ఏడు. పుట్టుకతో ఎవరూ దొంగలుగా పుట్టరు. పరిస్థితులు, సమాజం, కాలం, ప్రభావం వల్ల మంచివాళ్ళు కూడా దొంగలుగా మారవచ్చు. కొన్ని పరిస్థితులవల్ల సంఘం దృష్టిలో, చట్టం దృష్టిలో దోషులుగా మారిన ముగ్గురు దొంగల కథ ఇది. అల్లరి, నవ్వుల కథ

ఓం (హంతకుడు), జోహార్ (పోర్జరీలో దిట్ట), జీవన్ (ఎటువంటి ఇనప్పెట్టెనైనా అవలీలగా తెరుస్తాడు) లు జైలర్ కళ్ళు గప్పి జైలునుంచి పారిపోతారు. అనుకోని విధంగా, అనుకోని పరిస్థితుల్లో రతన్‌లాల్ ఇంట్లో చేరతారు. రతన్‌లాల్ కుమార్తె రాధ. ఆ ఊరి పినిపిగోట్టు శాకుంతలమ్మగారి మోహన్‌ను ప్రేమిస్తుంది. రతన్‌లాల్ ఇంటిమీద, దుకాణంమీద చాలా అప్పు ఉంటుంది. అప్పిచ్చిన సేఠ్, అప్పున్నా తీర్చు లేదా నీ కూతుర్ని నా కొడుక్కిచ్చి పెళ్ళిచేయి అంటాడు. రతన్‌లాల్‌కి ఎటూ తోచని పరిస్థితిలో ఈ ముగ్గురు దొంగలు రతన్‌లాల్‌ని సేఠ్ దారినుంచి తప్పిస్తారు. సేఠ్ కొడుకు పన్నిన వలనుంచి రాధని రక్షిస్తారు. మోహన్ మామ ఇనప్పెట్టెనుంచి డబ్బు దొంగిలించి మోహన్‌కి కట్నంగా ఇచ్చి వివాహానికి ముహూర్తం పెట్టిస్తారు. రాధని, మోహన్‌ను వివాహ మండపంలో ఆశీర్వదించే సమయానికి జైలర్ గోపాల్ కూడా వివాహానికి వస్తాడు. తర్వాత ఏం జరిగిందీ వెండితెరపైనేమాదారి.

మూంధ్రుడెవంగళ్" పేరుతో, అగ్రశ్రేణి తారాగణంతో తమిళంలో నిర్మించబడి విజయవంతంగా ప్రదర్శింపబడిన ఈ చిత్రాన్ని భారత్ పిక్చర్స్ (మద్రాసు) వారు కొన్ని మార్పులతో దాదామిరాసి దర్శకత్వంలో హిందీలో ప్రజాసంఖ్యకంగా నిర్మించారు.

ముగ్గురు దొంగలుగా ఓంప్రకాశ్, ఎ. ఎస్. జోహార్, జీవన్‌లు అత్యంత ప్రతిభావంతంగా పాత్రపోషణ గావించారు. వీరిలోకు దోషులుగా పారిపోయే ఫ్లాష్‌బాక్‌లో చూపడం చాలా బాగుంది. రాధగా జహీదా, మోహన్‌గా కనోద్ మెహ్రా అందం చూడ ముచ్చటగా వుంది. మన్‌మోహన్ కృష్ణ, సులోచన, సుందర్, రంజిత్, సుదీప్ కుమార్, వి. గోపాల్ మున్నగువారు తమ పాత్రలను తక్కువగా పోషించారు.

నౌషాద్ సంగీత దర్శకత్వంలో రాజేంద్రకృష్ణ వ్రాసిన పాటలన్నీ వినదగినవే

అత్యంతం అత్యంత వినోదాత్మకంగా నడిచే ఈ చిత్రాన్ని ఆంధ్రలో మారుత పిలిం సంస్థ శ్రీ కారా పిలిమ్స్‌వారు 1974వ సంవత్సరానికి మొదటి చిత్రంగా విడుదలచేసిన ఈ చిత్రం పిల్లలతో కూడా ప్రతివారు చూడదగ్గదే.

చిత్రజ్యోతి

కరారున విజయం

ధారావంగా మనకు తెలియని ఎన్నో రసవంతమైన కథా ఘట్టాలు నిబిడీకృతమై వున్నాయి. అటి కథాపుటాలలోని ఒక మన్లో హరమైన కథయే "కర్తార్‌ను విజయం".

వాంఛపులు అజ్ఞాతవాసం పూర్తిగావిస్తున్న సమయంలో కాలచక్రపుడనే అసుర రాజు తమ్ముళ్ళకిచ్చే బ్రహ్మాస్త్రం పెట్టింది. ఏకగ్రీవ జనితులైన ఇద్దరు మహావీరులు ఒకేసారి బాణ ప్రయోగంచేసే తప్పు తనకు మరణం సంభవించకుండునట్లుగా వరాన్నిపొంది, వరశక్తి గర్వంతో సమస్తలోక ప్రజలను భయకంపితులను చేస్తున్న తరుణంలో కృష్ణనారదులు ఆలోచించకర్తార్‌ను ఒకటిగాచేసే కాలచక్రపురి వధించే కథనమే..."కర్తార్‌ను విజయం"...

తెలుగుదేశంలో పౌరాణిక నాటకాల ద్వారా అశేష కీర్తి ప్రతిష్ఠలు నార్జించిన కీ॥ రిసేపల్లి శ్రీకాంత్ర కథ, పాటలు సమకూర్చగా శ్రీ వి. రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి కెమెరామెన్, మధు, విజయా : పవిత్ర కుటుంబం
అలంకార్ : తీన్‌చోర్
ఉర్వశి : దాదీ
మేనక : అభిమానవంతులు
వెంకటేశ్వర : హిఫాజత్
నవరంగ్ : Hannibal Brooks
వినోదా : గీత
జైహింద్ : చేపుడు చేసిన మనుషులు
లక్ష్మి : వాడే-వీడు
దుర్గాకళామందిరం : గంగ-మంగ
రామా : మీనా
మారుతీ : మరపురానిమనిషి
రాజకుమారి : డాక్టర్ బాబు
సరస్వతి : చిక్కుడుదొరకడు
శ్రీనివాస : జోషిలా
దుర్గామహల్ : మాయదారి పుల్లగాడు
కనకదుర్గ : బ్లాక్ మెయిల్
లీలామహల్ : మీనా
నేడుమహల్ : ఆలమ్ ఆరా
అప్సర : దసరా బుల్లోడు

రాశిచక్రం

6-1-74 మొదలు 12-1-74 వరకు

గ్రహస్థితి : మేషంలో శుక్రుడు; మిథునంలో శని, కేతువులు; ధనుస్సులో సూర్య, బుధ, రాహువులు; మకరంలో గురు, శుక్రులు; కుంభంలో వృషభ, మిథున, కర్కాటక, సింహాలలో—

వేడుకగ నవ్వు నూనె దరలు ఈ వారమంతా తేజోగా వుంటుని.

మేషం : అశ్వని, భరణి, కృత్తిక, 1 పాదం.

శుక్ర, గురు, శుక్రులు డబ్బు, గౌరవం మాత్రమే కాకుండా, చాలా విధాల ప్రోత్సాహకరమయిన పరిణామాలు యిస్తారు. ధైర్యంగా వ్యవహారాలు నిర్వహించడంవలనుగా కారు. బుద్ధిబలాప్రకాశవంతంగా ఉంటుంది. అధికారులు మీకు అవసరమయిన సహాయం చేస్తారు. ఈ వారం కుటుంబంలో శుభకార్యాల సంబంధమయిన ఆలోచనలు. హడావిడి యెక్కువ. ఈ సంబంధంలో పనులు సామరస్యమవుతుంది. మీ కక్షిమించిన అనుకూలత కలుగుతుంది. డబ్బు ఇబ్బంది ఉండదు. వృత్తి, వ్యాపారాలు బాగా సాగుతుంది. 9, 10 తేదీలలో మిత్రులతో భోజన విలాసాలు; వస్తువులు కొంటారు.

వృషభం : కృత్తిక, 2, 3, 4, పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పా

ఈ వారం ప్రయాణం తక్కువ. అపజయం పొందుతారు. నష్టపడతారు. కాని, రోజులు సౌమ్యంగా గడవవు. ఈ వారం విస్తృతంగా లెక్కువ. కొందరు. ఏమిలేని మాటలతో మిమ్మల్ని భయపెడుతూ ఉంటారు. కుటుంబంలో అనుకూలంగా ఉంటుంది. మీకు మిగతావారంతా సహాయం చేస్తారు. దానాలు. ఏర్పాటుల సందర్భంలో మీకు విజయం కలుగుతుంది అయితే చివరినిమిషం దాకా. ఆందోళనగా ఉంటుంది. ఉద్యోగంలో. జీతం పెరుగుతుంది. ఆస్తి సంబంధమయిన ఇబ్బందులు తొలగుతాయి. 7, 8 తేదీలలో పుత్రులవల్ల ఆందోళన; త్రిప్పుట; దండగ ఖర్చులు.

మిథునం : (మృగశిర పా. 4, 5 పాదాలు ఆర్ద్ర 1, 2, 3 పా.

ఈ వారం మీకు రావలసిన డబ్బును రాబట్టుకొనడంలో తగాదాలు రేగుతాయి. పరిచితులు కూడా మీమీద వ్యతిరేక బుద్ధితో ఉంటారు. వ్యవహారాలలో మీరు ఎక్కువ శ్రమపడతారు. చివరకు పనులు నాదించుకొంటారు. కొందరెగాంద్ర బాధ ఉంటుంది. మీరు, మీ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తున్నా. కొందరు మీ పనిమీద సందేహాలు కలిగిస్తారు. విద్యావ్యాసంగాలు సరిగా సాగవు ఆరోగ్యం తిన్నగా ఉండదు బంధువులను గురించి కీడుకలిగిన కబురు తెలుస్తుంది. 11 12 తేదీలలో పుణ్యకార్యాలు. డబ్బు రాబడి.

కర్కాటకం : (పునర్వసు. మిత్రమీ. ఆశ్లేష)

ఈ వారం బయటి వ్యవహారం గంభీరంగా, గౌరవంగా నడుస్తుంది. కాని, మనస్సులో ఉత్సాహం, తృప్తి వుండవు. చాలా ముఖ్య విషయాలలో లోటుకనబడుతూ వుంటుంది. ముఖ్యంగా డబ్బు ఇబ్బంది ఎక్కువ. ఎప్పటికప్పుడు, బ్రహ్మప్రయత్నంగా శ్రమపడతారు. సర్దుబాటు చేసుకొంటూవుంటారు. బంధువులతో విరోధాలు వస్తవి వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. పిల్లల ఆరోగ్యం మొదలయిన వాటిలో చిక్కులేర్పడినందువల్ల అశాంతిగా వుంటుంది 7, 8 తేదీలలో వృత్తిలో చిక్కు సమస్యలు: కుటుంబంలో బాధలు.

సింహం : మఘ, పుబ్బ, ఉత్తర 1 పా

ఎన్ని అడ్డంకులున్నా, పట్టింతగా ముందుకు పోగలుగుతారు. చేసిన నిర్ణయాలను అమలులో పెడతారు. వృత్తి, వ్యాపారాలు బాగా జోరుగా సాగుతవి. ఈ సందర్భంలో అవసరమయిన అనుకూలతలన్నీ ఏర్పడుతవి. మంచి మనుష్యులు తోడవుతారు. మీరు వేసే పనులు వ్యర్థపోకుండా అమలు జరుగుతవి. సంఘంలో గౌరవం సంపాదిస్తారు. రాజకీయాలలో జయం కలుగుతుంది. ఓటలు, చూపులు, వాహనాలు మొదలయినవి సంపాదించుకొంటారు. అధికారులు బాగా సాయం చేస్తారు. తొమ్మిది పది తేదీలలో దండుగ ఖర్చులు. అనారోగ్యం. బంధు దర్శనం.

కన్య : ఉత్తర 2, 3, 4 పా. హస్త. చిత్త 1, 2. పా

ద్వాలకోసం, దాంపత్యకలకోసం విపరీతంగా డబ్బు పడితారు. ఈ వారం డబ్బు ఖర్చుపెట్టి ఎదుటివారిని తృప్తిపరచాలనే ఉబలాటం యెక్కువ దాంతో శ్రమపడతారు. ధనసంపాదనయందు ప్రయత్నాలు చేస్తారు. ఉపయోగమా, నిరుపయోగమా అని ఆలోచిందరు. వ్యవహార సందర్భాలలో మీ శక్తికి ఎదురుశక్తి ఉండదు. అన్ని సందర్భాలలో జయం కలుగుతుంది. బంధువుల తాకిడి యెక్కువ. నియమాలవల్ల సౌకర్యాలు అమరవు కుటుంబంలో సంతోషకార్యాలు జరుగుతవి. కళ్ళలో బాధలు కలుగుతవి. 6, 7 తేదీలలో వ్యవహారానుకూలత. ప్రయాణాలు.

తుల : చిత్త 3, 4 పా. విశాఖ 1, 2, 3 పా.

ఎదుటివారు మిమ్మల్ని మెచ్చుకొనడంలో. మిమ్మల్ను మీరు మరిచిపోయి, నాట్యంకాని పనులను పైన పెటుకొంటారు. వృత్తి బాగా సాగుతుంది. దాని నుంచి ఆదాయం చేతికి చిక్కించుకొనడంలో చిక్కు లేర్పడుతవి. అడ్డు యిస్తే మొదలైన ఆస్తి సంపాదించుకొంటారు. ఉద్యోగంలో స్థానం మార్పులు వచ్చే అవకాశాలున్నవి. అన్నదమ్ముల వంటివారు మీమీద నేరాలు పెడతారు. వారం రెండవ సంగంలో తీర్థ ప్రయాణాల వంటివి చేస్తారు. పండితులతో సహవాసం వస్తుంది. 7, 8 తేదీలలో ఉత్సాహవంతమయిన వార్తలు; మిత్రులను సంపాదించుకొనడం.

వృశ్చికం : విశాఖ, అనూరాధ జ్యేష్ఠ వా. 4

మాట పలుకుబడి బాగా చెలామణి అవుతుంది. వ్యవహారాలు సాధిస్తారు. సాటివారిలో అభిమానం సంపాదించుకొంటారు. కుటుంబ విషయాలలో అనేక రకాలయిన చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుంది. బంధువర్గంలోనివారు నిరాస్తి విషయంలో వివాదాలు లేవదీస్తారు. ఈ విధమైన చిక్కులు అశాంతి కలిగిస్తవి. వ్యాపారాలు అంతగా తృప్తికరంగా సాగవు. దేహారోగ్యం పరిగా వుండదు. తటాలున తీవ్రమయిన అనారోగ్యాలుచేసే అవకాశాలున్నవి. ఉద్యోగంలో అధికారం పెరుగుతుంది. 11, 12 తేదీలలో అధికార, గౌరవాలలో పెంపు; పుణ్య, సాంఘిక కార్యాలు.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 పా.

ధైర్యంతో, సాహసంతో విజృంభించి జీవితయాత్ర సాగించగలుగుతారు. ఈ వారం అన్ని హంగులు అమరుతవి. సాటివారికి అనేకవిధాల సహాయం చేస్తారు. బంధు మిత్రులకేకాకుండా, సాయివారికన్నీ అవసరమయిన పనులు సాధించిపెడతారు. కుటుంబంలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటారు. అయితే, ఈ ఇబ్బందులు మీ సడకను అడ్డగించవు. నెమ్మదితనం, పట్టుకు బదితో అవసరమయిన డబ్బును సమకూర్చుకొంటారు సగలు కొంటారు. 7, 8 తేదీలలో గౌరవం; వ్యవహార జయం; పుణ్యకార్యాలు.

మకరం : ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

ఈ వారం మీరు జాగ్రత్తతో మెలగాలి. మీరు పెట్టుకొన్న ఆశలు అన్నీ నెరవేరవు తనని అనుకోవడం అబద్ధ నిమిషంవరకు ఆశలు ఊరించిన వ్యక్తులు ఆశలో మీకు ప్రతికూలంగా తిరగగల అవకాశాలున్నవి. వృత్తి, ఉద్యోగాలలో యీ లక్షణం కనబడుతుంది. ఈ వారం డబ్బు యిబ్బందులున్ను యెక్కువగా ఉంటవి. కుటుంబంలో ప్రశాంతత తక్కువ. మీమంచి ఏ సలహా సరిపడకావలసినవారు విషయంగా మీకు చెప్పరు వారసకొన్నవి మీరు చెయ్యలేని బాధపడతారు. 8, 9 తేదీలలో శ్రమతో పుణ్యకార్యాలు. అధికారులతో వివాదాలు.

కుంభం : ధనిష్ఠ 3, 4 వా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3, పా.

ఈ వారం డబ్బు నష్టం యెక్కువగా ఉంటుంది. మీ మీద మీకు నమ్మకం యెక్కువవుతుంది. పట్టుదల పెరుగుతుంది. లాభనష్టాల ఆలోచన లేకుండా, తలచిన పని నెగ్గడమే ముఖ్యమని అనుకొంటారు. ఈ ధోరణిలో నష్టపడతారు. పొగడ్తలు సంపాదించుకొంటారు. సంఘంలో గౌరవం సంపాదిస్తారు. చేతికి రావలసిన డబ్బురాదు. డబ్బు కోసం బంధువులు మీ దగ్గర చేరుతారు. చిక్కులు తేవడానికి అవకాశమున్న ఉమ్మడి పనులలో దిగకుండా ఉండడం అవసరం. వృత్తి సమరూపంగా సాగుతుంది 11, 12 తేదీలలో ఉత్సాహంతో వాహనాలు; ఆస్తుల అనారోగ్యం.

మీనం : (పూర్వాభాద్ర. 4 వా. ఉత్తరాభాద్ర. రేవతి)

ఈ వారం మొత్తంమీద అనుకూలమయిన కాలం. ముఖ్యంగా వ్యాపారాలు బాగా తృప్తికరంగా సాగుతవి. వస్తువుల మీద, యంత్రాల మీద పెద్ద మొత్తాలలో డబ్బు పెడుతారు. ఉద్యోగంలో హోదా పెరుగుతుంది. ఆహార పొట్టం సరిగా అమరదు. సాటివారిలో పొగడ్తలు వస్తవి. సాంఘిక కార్యాలలో పెద్ద బాధ్యతలు పైన పడుతవి. సంసారంలోని బాధ్యతలు కలవర పెడుతవి. డబ్బు సర్దుబాటులో శ్రమపడతారు. కళ్ళలో బాధలు కలుగుతవి. నిరాస్తి సంబంధంలో పేచీలు వస్తవి. విద్యా పరిశ్రమ విరాటంకంగా సాగుతుంది. తొమ్మిది, పది తేదీలలో అధికారుల ద్వారా కార్యసిద్ధి. లోకుల వల్ల గౌరవం.

నాయోరి సుబ్బరాయిశాస్త్రి,
147-11 డి, బాలాజీనగర్, మద్రాసు-14.

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



హస్తప్రయోగం, అవయవం చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, శుక్ల నష్టం, నపుంసకత్వం, ఉబ్బసం, కుష

రైతులనుంచి రెవిన్యూ బకాయిల వసూళ్ళు

ముఖ్యమంత్రికి మార్కాపురం ఎం.పి. శ్రీ నరసింహారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4—రైతులనుంచి ప్రత్యేకించి పేద, మధ్యతరగతి రైతులనుంచి వార్షిక వంతు బకాయిలను మాత్రమే వసూలుచేయాలని కోరుతూ పార్లమెంటు సభ్యుడు శ్రీ పి.నరసింహారెడ్డి(మార్కాపురం), శాసనసభ్యుడు శ్రీ ఓంకార్ నిన్న ముఖ్యమంత్రిని కలుసుకుని ఒక విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

తెలంగాణా ప్రాంతంలో ఇటీవల ప్రవేశపెట్టిన రెవిన్యూ బకాయిలపై వడ్డీవసూలు చేసే నిర్ణయం నిలిపివేయాలని కూడా వారు కోరారు. పీనల్ వడ్డీని రద్దుచేయాలని, రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన వర్చిడీలను వసూలు చేయరాదని కూడా వారు ఆ పత్రంలో కోరారు.

అన్ని రకాల బకాయిల వసూళ్ళపై అన్ని ప్రభుత్వ శాఖల కెండీకరించాయని వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. బకాయిల వసూళ్ళలో ప్రజలను బాధించడానికి పంకోదించడంలేదని కూడా వారు తెలియజేశారు.

పేద రైతులు-నెలకొల్పిన హల్లర్లకు లైసెన్సులు

ముఖ్యమంత్రికి శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— మధ్యతరగతి, పేద రైతులు ఇప్పటికే నెలకొల్పుకున్న హల్లర్లకు లైసెన్సులు ఇవ్వవలసిందిగా శాసనసభలో సోషలిస్టు డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును కలుసుకుని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రమంతటిని ఒకే యూనిట్‌గా ఎంచి ఇలా తమవన్నీ దృష్ట్యా, హల్లర్లకు లైసెన్సులు ఇచ్చే పద్ధతి నిర్ణయంలో స్థానికంగా ఉత్పత్తి అయ్యేధాన్యాన్ని మార్కెట్లకి తీసుకోవలసిన అవసరం లేదని ఆయన వివరించారు

నెల్లూరు జిల్లాలోని పోతుపాలెం, తిక్కవరం ఎంపింగ్ పథకాలు వెంటనే పూర్తి చేసి, ప్రస్తుత పైపులకు పిటి నీరు సరఫరాచేయవలసినదిగా శ్రీ రెడ్డి విజ్ఞప్తిచేశారు.

ఎరువుల సరఫరాలో రాష్ట్రానికి అన్యాయం

ఎం. ఎల్. సి. శ్రీ పి. వెంకటరావు విమర్శ

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాదు, జనవరి 5— ఎరువుల కోటా విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఉద్దేశ్యపూర్వకంగా అన్యాయం చేస్తున్నదని శాసన మండలి సభ్యుడు శ్రీ పి. వెంకటరావు ఇటీవల ఆరోపించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆహారధాన్యాలఉత్పత్తి ఎక్కువగా జరుగుతున్నప్పటికీ, ఎరువుల కేటాయింపుకు సంబంధించి కేంద్రం సవాయిధాటిలోనిదని శ్రీ వెంకటరావు ముఖ్యమంత్రిని సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

రాష్ట్రానికి మరిన్ని ఎరువుల సంపాదించే నిమిత్తం తక్షణం చర్యలు తీసుకోవలసిందిగా ఆయన ముఖ్యమంత్రికోరారు.

సుస్థిరశాంతికి ప్రపంచ దేశాల మధ్య సహకారం

హైదరాబాదు సభలో శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 5— ప్రపంచంలో సుస్థిరశాంతి నెలకొనేందుకు ప్రతిదేశం ఏకపక్షంగా ఏదుచర్యలు తీసుకోవలసిన అవశ్యకత వున్నప్పటికీ, ప్రపంచ దేశాలు పరస్పరం సహకరించుకోవడం మీదనే ప్రపంచ శాంతి ఆధారపడి వున్నదని నిన్న ఇక్కడి ప్రారంభమైన అఖిలభారత శాంతి, భద్రత, సంస్కృతుల సదస్సుకు అధ్యక్షత వహిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

ప్రపంచంలో ఎల్మ్రాంతాలలో తరచు సంఘర్షణలు తలఎత్తి శాంతికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతున్నదనీ, ఇలాంటి పరిస్థితులను నివారించవలసిన బాధ్యతలన్ని దేశాల మీద వున్నదనీ శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

జాతీయ నిర్మాణ కృషిలో ఇండియా నిమగ్నమై వున్నప్పటికీ, భారత నాయకులు ప్రపంచంలో తమకుగల బాధ్యతలను ఎన్నడూ విస్మరించలేదు. కీ రిక్షిపులు జవహర్‌లాల్ నెహ్రూ నిజమైన శాంతిదూతగా, శాంతియుత సహజీవనం, తటస్థ విధానాలను ప్రపంచానికి అందించారు. ఆయన దూరదృష్టివల్లనే మనం నాడు ఆసియా, ఆఫ్రికాలోని వర్ధమాన దేశాలకు రాజకీయ, సైనిక మండలాల ఒత్తిడికి దూరంగా తటస్థ మండలం నిర్మ కల్పించిందని ముఖ్యమంత్రి వివరించారు.

ఇండియాపై నలుమూలల యుద్ధాలు రుద్దబడినప్పటికీ, భారత నాయకులు సత్వర శాంతిస్థాపనకే ప్రయత్నాలు చేశారని ఆయన అన్నారు. ప్రపంచ వేదికలలో బాంబ్ మాటలకు తావనాడు ఇంతి పిలువ చేకూరడానికి కారణం, శాంతిస్థాపనకు భారత నాయకులు చేయాలితో చేసే కృషేనని ఆయన అన్నారు.

శత్రువు దాడిని ఎదుర్కొనేందుకు వర్తమాన దేశాలు తమ వనరులన్నిటిని కేంద్రీకరించి నిరంతరాయంగా అప్రమత్తంగా వుండకూడదని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

భారత—సోవియెట్ ఒప్పందం విషయం ప్రస్తావించి, విభిన్న రాజకీయ, సాంఘిక వ్యవస్థలు వున్నప్పటికీ శాంతియుత సహజీవనం, సహకారం విషయాలలో విశ్వాస్యాన్ని ఒప్పందంద్వారా రెండు దేశాలు పునరుద్ఘాటించాయని శ్రీ వెంగళరావు చెప్పారు.

ఇండియా చేపట్టిన అంతర్జాతీయ ఒప్పందాలు, భారత ప్రజల ఆర్థికాభివృద్ధి, ప్రపంచంలో శాంతి నెలకొనడం అన్ని ప్రాథమిక లక్ష్యాలను ఉద్దేశించి చేపట్టినవే నన్న అవగాహన ప్రపంచ దేశాలకు కలగగలదన్న ఆశాభావం ముఖ్యమంత్రి ప్రకటించారు.

సదస్సు ప్రారంభం

ప్రపంచ శాంతిమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ రషీద్‌అలీ సదస్సును ప్రారంభిస్తూ, ఆర్థిక స్వాతంత్ర్య సాధనకుగాను, ఇటీవల ఇండియా రక్షణ చేపట్టుకున్న ఆర్థిక ఒడంబడిక కారణంగా నెలకొన్న తాజాపరిణామాన్ని సద్వినియోగం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ వి. కె. కృష్ణమేనన్

సదస్సులో శ్రీ వి. కె. కృష్ణమేనన్ ప్రసంగిస్తూ, ఆసియా సమష్టి భద్రతా వ్యవస్థ ఏర్పాటుకు నాంది పలకవలసిన తరుణం ఆసన్నమైనదని చెప్పారు. ఇందుకు ఇండియా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

సమావేశంలో రష్యాలో భారత మాజీ రాయబారి శ్రీ కె. పి. ఎస్. మేనన్, సోవియట్ ప్రతినిధి వర్ల నాయకుడు శ్రీ అసిమోవ్, ఇటలీ ప్రతినిధివర్గం నాయకుడు ప్రసంగించారు.

ప్రధాని సందేశం

ఇండియా అనుసరిస్తున్న అలీనవిధానం, శాంతియుత సహజీవన విధానం శాంతి శక్తులను పటిష్టం చేశాయని, ఈ విధానాన్ని దేశం కొనసాగించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సమావేశం ప్రారంభం సందర్భంగా పంపిన సందేశంలో పేర్కొన్నారు.

విశాఖపట్నం-పూరీ ఎక్స్‌ప్రెస్ బస్సులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జనవరి 5— విశాఖపట్నం కలెక్టర్ శ్రీ కె. జయచారతరెడ్డి ఇటీవల ఇక్కడ విశాఖపట్నం-పూరీ ఆర్.టి.సి. బస్ సర్వీసుకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సూపర్ ఎక్స్‌ప్రెస్ సర్వీసు బస్సు రోజు విడిచి రోజు ఇక్కడనుంచి మధ్యనే క్వార్ మీదుగా పూరీకి వెడుతుంది.

ముఖ్యమంత్రికి ఎన్.జి.ఓ.ల కృతజ్ఞత

హైదరాబాద్, జనవరి 5—రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘ అధ్యక్షుడు శ్రీ బి. వి. రామకృష్ణారావు, కార్యదర్శి శ్రీ యు. వి. ఎస్. కాత్రి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును మొన్న కలుసుకొని 1972—73 లో పెండ్లి కాలాన్ని "సెలవు"గా పరిగణిస్తూ తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సెలవు కాలంలోను అందరికి జీతాలు ఇవ్వాలని కోరుతూ వారొక వినతి పత్రాన్ని అందజేశారు

వరంగల్లు పట్టణంలో హెచ్. ఆర్. ఎ. 15 శాతం ఇవ్వడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ విధంగా విశాఖపట్నం, గుంటూరు, విజయవాడలలో కూడా ఇవ్వాలని వారు కోరుతూ మరొక విజ్ఞాపన పత్రాన్ని ముఖ్యమంత్రికి అందచేశారు

రాష్ట్రాన్ని ఒకే ఆహార మండలంగా ఏర్పాటుచేయడంపట్ల వారు తమ హర్షం వ్యక్తంచేశారు.

హైదరాబాద్ సమీపంలో గోడ కూలి ఒకరి మృతి

హైదరాబాద్, జనవరి 5— ఇక్కడకు సమీపంలోని సహార్‌నగర్‌లో నేటి మధ్యాహ్నం నిర్మాణంలోవున్న గోడ కూలి మీదపడగా ఒక కార్మికుడు అక్కడికక్కడే చనిపోయాడు. గాయాలు తగిలిన మరొక వ్యక్తి ఆసుపత్రిలో చేర్చారు. అతని పరిస్థితి తీవ్రంగా వుందని తెలుస్తున్నది.

మంత్రికి ఎం.ఎల్.ఎ. విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 5— ప్రకాశం జిల్లా చీరాల తాలూకాలోని ఈపూరుపాలెం, పేటపాలెం గ్రామాలలోని రెండు డ్రైనేజి కాలువల త్రవ్వకం కార్యక్రమం త్వరలో పూర్తికావడానికి ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకునేటట్లు చూడాలని శాసన సభ్యుడు శ్రీ జి. కోటయ్య మీడియం ఇరిగేషన్‌శాఖ మంత్రిని కోరారు.

ఉపాధ్యాయుల సమ్మెకాలం సమస్య

ముఖ్యమంత్రికి నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు శ్రీ హుస్సు బాలకృష్ణయ్య, శ్రీ పింగిరాజు రామకృష్ణయ్య నిన్న ముఖ్యమంత్రిని కలుసుకుని ఉపాధ్యాయుల సమస్యల గురించి చర్చించారు. సమస్యల పరిష్కారానికి సాధ్యమైనంతవరకు కృషిచేయగలనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

గత ఏప్రిల్ 24 నుంచి జూన్ 23 వరకు కొందరు ఉపాధ్యాయులు ఏదవతరగతి కిర్స హిందారని, మిగిలినవారు ఏప్రిల్ 24 నుంచి మే 31 వరకు పనిచేశారని, ఈ కాలాన్ని పనిచేసినట్లు పరిగణించాలని శ్రీ రామకృష్ణయ్య, శ్రీ బాలకృష్ణమ్మ మాటిందారు.

ఈ సమస్యను పరిశీలించి తనకు నివేదికను సంపవలసిందిగా ముఖ్యమంత్రి విద్యాశాఖ కార్యదర్శిని కోరారు.

రిజిస్టరైన ప్రభుత్వేతర పాఠశాలల టీచర్లందరికీ లిబరలైజ్డ్ పెన్షన్ రూల్స్ అమలు పరచాలన్న సూచనను పరిశీలించగలనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఇండియాలోపత్రికలపై గుత్త సంస్థల అదుపు

శ్రీ శశిభూషణ్ విమర్శ

హైదరాబాద్, జనవరి 5— ఇండియాలో పత్రికలపై ఇంకా గుత్త వ్యాపార సంస్థల అదుపువుందని, పత్రికలకు స్వేచ్ఛలేదని యంగ్‌టర్క్ నాయకుడు శ్రీ శశిభూషణ్ వేడిక్కడ అన్నారు.

అఖిల భారత ఉద్యోగ పత్రిక సంపాదకుల రాష్ట్ర శాఖ వరసుగు ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ, గుత్త సంస్థల నుంచి పత్రికలకు విముక్తి కల్పించాలని అన్నారు.

పరిమిత వియంత్రణపై తనకుగల నమ్మకాన్ని ఆయన పునః ప్రస్తావిస్తూ, సంఘ, జాతీయ వ్యతిరేక దర్శనలను అరికట్టేందుకు ఈ పద్ధతిని వినియోగించాలని ఆయన అన్నారు.

నక్సలైట్ల ఉరిశిక్షల రద్దుకు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 5— నాటకణం నక్సలైట్ మరణశిక్షను యావజ్జీవకారాగారశిక్షగా మార్చడం, ప్రజాస్వామ్య శక్తులకు విజయమని అభివర్ణిస్తూ తదితర నక్సలైట్ నాయకుల ఉరిశిక్షలను కూడా ఇదే విధంగా తగ్గించాలని జంటనగరాల పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు, స్థానిక వ్యాయవాది శ్రీ పి. వెంకటేశ్వర్లు కోరారు.

ప్రకాశం జిల్లాలో సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటుకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, జనవరి 5—ఇటీవల ఇక్కడ ప్రకాశం జిల్లా "ఆంధ్రసేన" కార్యకర్తల మహాసభ కళ్యాణ మండపంలో జిల్లా ఆంధ్ర సేన ప్రెసిడెంట్ శ్రీ జాగర్లమూడి దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగినది. సమావేశాన్ని ఆంధ్రసేన సలహాదారు శ్రీ సోంపల్లి పిచ్చయ్యనాయుడు ప్రారంభించారు.

సర్వశ్రీ మాదాల జానకిరామ్, నల్లమోతు రాజగోపాలరావు, ఏ. వి. ఎల్. నరసింహారావు ప్రసంగించిన పిదప ఆంధ్రసేన సహాయ కార్యదర్శి శ్రీ కొల్లు అంకబాబు వందన సమర్పణం చేశారు.

సమావేశంలో షట్నూత్ర పథకాన్ని తిరస్కరిస్తూ, కేంద్ర విశ్వవిద్యాలయాన్ని ఆంధ్ర ప్రాంతంలో నెల్కొల్పవలెనని, ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక బోర్డును నెలకొల్పవలెనని, ఒంగోలు పట్టణం అభివృద్ధికి ప్రత్యేక నిధులను సమకూర్చవలెనని, ముడి సరకు సమృద్ధిగా లభించే ప్రకాశం జిల్లా, మార్కాపురం, పొదిలి తాలూకా ప్రాంతంలో సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పవలెనని, మధ్య దళారీలు లేకుండా సరసమైన ధరలకు ఎరువులను, క్రిమి సంహారక మందులను రైతులకు అందచేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ పలు తీర్మానించారు.

సాయంత్రం బహిరంగసభ జరిగినది.

నిరుద్యోగ ఇంజనీర్ల సభ

ఒంగోలు, జనవరి 5— ప్రకాశం జిల్లా నిరుద్యోగ ఇంజనీరింగ్ పట్టభద్రులు ఇటీవల ఇక్కడ సమావేశమై శ్రీ పేనుదోటు లాస్కర్‌ను తమ సంఘం కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

రిక్షా యజమానుల సంఘం

ఒంగోలు, జనవరి 5—పట్టణ రిక్షా ఓనర్సు అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆంధ్రసేన రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీ కొల్లు అంకబాబు అధ్యక్షుడుగా శ్రీ ఏ. ప్రభాకరరావు కార్యదర్శిగా ఎన్నుకోబడినది.

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పనిపట్ల శ్రీ బత్తుల సత్యనారాయణ అధ్యక్షతవహించారు. కార్యాలయానికి ఎం. ఎల్. ఏ శ్రీ కొల్లూరి నారాయ స్వామి ప్రారంభోత్సవం చేశారు.

పెద్దాపురంలో దుకాణాలకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, జనవరి 5—తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం పురపాలక సంఘంవారు రు. 32,900ల ఖర్చుతో నిర్మించిన అయిదు దుకాణాలను ఇటీవల మునిసిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ శ్రీ ముప్పిన రామారావు ప్రారంభోత్సవం చేశారు.

మాజీ వైస్ చైర్మన్ శ్రీ తలా రామారావు సభకు అధ్యక్షత వహించారు.

పిఠాపురం మునిసిపాలిటీ మేనేజరు శ్రీ జయంతి వెంకట రమణయ్య ప్రసంగించారు.

స్పెషల్ ఆఫీసరు శ్రీ లంకలపల్లి వెంకటేశ్వరరావు తొలుత స్వాగతం పలుకుతూ రు. 1,25,000 ల ఖర్చుతో మునిసిపాలిటీ నిర్మించదలచిన 15 దుకాణం గదులలో భాగంగా, ఇప్పుడు ఈ అయిదు గదులను నిర్మించినట్లు తెలియచేశారు.

మునిసిపల్ మేనేజరు శ్రీ కులుపూరి రాయన్న వందన సమర్పణం చేశారు.

గ్రంథాలయంలో గోష్ఠి

పెద్దాపురం, జనవరి 5— తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయ సంస్థ వారి స్థానిక ఉప గ్రంథాలయం ఆధ్వర్యాన ఇటీవల" విద్యార్థులు—రాజకీయాలు" అనే అంశంపై గోష్ఠి జరిగినది. స్థానిక మహారాజా కళాశాల ప్రిన్సిపాలు శాస్త్రిపతి శ్రీ జి. చిరంజీవులు అధ్యక్షత వహించారు.

శ్రీ దేవుల రామకృష్ణ శర్మ, శ్రీ యు. సత్యనారాయణ ప్రభృతులు పాల్గొన్నారు. తొలుత లైబ్రేరియన్ శ్రీ ఆదుమిల్లి రంగారావు స్వాగతం పలికారు. శ్రీ పవాల సుబ్బారావు చివరి వందన సమర్పణం చేశారు.

తమిళనాడులో రెండవ అధికారభాషగా తెలుగు

రాష్ట్ర శాసనసభలో తీర్మానం ప్రతిపాదించనున్నట్లు హొసూరు ఎం. ఎల్. ఎ. వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— తమిళనాడు రాష్ట్రంలో తెలుగు భాషను రెండవ అధికార భాషగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తమిళనాడు అసెంబ్లీలోని హొసూర్ తాలూకా ప్రతినిధి శ్రీ కె. ఎస్. కోదండరామయ్య ఇటీవల ఇక్కడి తెలియచేశారు.

తనతో పాటు ఆ ప్రాంతానికి చెందిన తెలుగు మాట్లాడే మరొక శాసనసభ్యుడుతమ రాష్ట్ర అసెంబ్లీలో తమిళనాడులో తెలుగును రెండవ అధికారభాషగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని తీసుకొనివచ్చే ఉద్దేశంలో వున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తమిళనాడు రాష్ట్రంలో 50 లక్షల మందికిపైగా తెలుగు మాట్లాడేవారు వున్నారని, వారిపిల్లలకు అక్కడి విద్యాసంస్థలలో మాతృభాషలో విద్యాబోధనకు అవకాశాలు కల్పించబడ్డాయని శ్రీ కోదండరామయ్య చెప్పారు.

ధర్మపురి జిల్లా హొసూరు నియోజకవర్గంలోనే తెలుగు బోధనా భాషతో కూడిన 500 ఎలిమెంటరీ స్కూళ్ళు, 16 హైస్కూళ్లు, వాటిలో మాత్రం మిడిల్ స్కూళ్ళు వున్నాయని ఆయన వివరించారు.

తమిళనాడు ప్రభుత్వం ధర్మపురి జిల్లానే కాక పదిరాష్ట్రాల సరిహద్దు, దక్షిణార్కాట్ జిల్లాలలో కూడా అల్పసంఖ్యాకుల భాషలలో తెలుగు మీడియం తరగతులను నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు.

హొసూరు తాలూకాలోని నాలుగు లక్షల జనాభాలో 75 శాతం మంది తెలుగు మాట్లాడేవారేనని, వారు తమ ప్రాంతంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం స్మారక భవనం నిర్మిస్తున్నారని, ఆంధ్రకేసరి శతజయంత్యుత్సవాలలో శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి ఈ భవనానికి శంకుస్థాపన చేశారని, అక్కడి కూడా ఆంధ్రకేసరి శతజయంత్యుత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయని శ్రీ కోదండరామయ్య తెలిపారు.

ఆంధ్ర కేసరి స్మారక భవన నిర్మాణానికి అవసరమైన రాష్ట్ర ప్రభుత్వంనుంచి ఆర్థిక సహాయం అందేటట్లు చూస్తానని ఆయన హామీ యిచ్చారన్నారు.

తమిళనాడు శాసనసభ్యుడు శ్రీ కె. ఎస్. కోదండరామయ్య హొసూరు తాలూకా ఆంధ్ర సాంస్కృతిక సమితి అధ్యక్షుడుగా వున్నారు

ఆయన సమితి కార్యదర్శి శ్రీ మామ స్వామితో కలిసి, మొన్న ఇక్కడికి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకొని, హొసూరు తాలూకాలో ఆంధ్ర కేసరి స్మారక భవన నిర్మాణానికి లోగడ శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన వాగ్దానం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుంచి ఆర్థిక సహాయం త్వరలో అందేటట్లు చూడాలని కోరారు. దానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అంగీకరించారు

తరువాత శ్రీ కోదండరామయ్య శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డిని కూడా కలుసుకున్నారు.

తమిళనాడులో సుమారు 150 మంది తెలుగు పండితులు వున్నారని, వారందరు నాలుగు మాసాల్కితం సమావేశమై ఒక సంఘాన్ని ఏర్పాటుచేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.

త్వరలో తమిళనాడులోని తెలుగు పండితుల మహాసభ జరపడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు

లలితకళా నికేతన్ వార్షికోత్సవాలు

నేటినుంచి ప్రారంభం

రాజమండ్రి, జనవరి 5— ఇక్కడి లలితకళా నికేతన్ ఎనిమిదవ వార్షికోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా తొమ్మిదవ తేదీలో స్థానిక సమరాజ గురుకులం ప్రాంగణం భిమిడిపాటి కామేశ్వరరావు నగరంలో పెద్ద ఎత్తున జరుగుతాయి.

ఈ సందర్భంగా జరిగే నాటకాల పోటీలను ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమి ప్రత్యేకాధికారి శ్రీ జె. బాబారెడ్డి అధ్యక్షతన గల సంప్రదాయపు ఉత్తమ నటుడు శ్రీ టి. శ్రీకాంత్ ఆరవ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభిస్తారు. పోటీలు, స్టాంపుల ప్రదర్శనను శ్రీ వాడ్రేవు బాపిరాజు ప్రారంభిస్తారు.

తొమ్మిదవ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలరు శ్రీ ఎల్. జుర్లయ్య అధ్యక్షతన జరిగే సభలో శ్రీమతి పండితారాధ్య బుల్లయ్య విజేతలకు బహుమతి ప్రదానం చేస్తారు.

27 న రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఉద్యోగుల సంఘ సమావేశం

హైదరాబాద్, జనవరి 5—అఖిల ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘ వార్షిక సమావేశం ఈ నెల 27 వ తేదీన జరపడానికి సంఘ కార్యవర్గం నిర్ణయించింది.

శ్రీ కె ఎం. ఖాన్ అధ్యక్షుడుగాను, శ్రీ ఏ వాసుదేవమేనన్ కార్యదర్శిగాను ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటైనది.

శ్రీ గోరంట వెంకన్న శతజయంత్యుత్సవాలు

తిమ్మసముద్రం, జనవరి 5— ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలో "మహాదాత కీర్తిశేషులు శ్రీ గొంట వెంకన్న శతజయంత్యుత్సవాలు వచ్చే మార్చి ఏప్రి. ఎనిమిది, తొమ్మిదవ తేదీలలో స్థానిక సమరాజ గురుకులం ప్రాంగణం భిమిడిపాటి కామేశ్వరరావు నగరంలో పెద్ద ఎత్తున జరుగుతాయి.

ఈ సందర్భంగా జరిగే నాటకాల పోటీలను ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమి ప్రత్యేకాధికారి శ్రీ జె. బాబారెడ్డి అధ్యక్షతన గల సంప్రదాయపు ఉత్తమ నటుడు శ్రీ టి శ్రీకాంత్ ఆరవ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభిస్తారు. పోటీలు, స్టాంపుల ప్రదర్శనను శ్రీ వాడ్రేవు బాపిరాజు ప్రారంభిస్తారు.

తొమ్మిదవ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలరు శ్రీ ఎల్. జుర్లయ్య అధ్యక్షతన జరిగే సభలో శ్రీమతి పండితారాధ్య బుల్లయ్య విజేతలకు బహుమతి ప్రదానం చేస్తారు.

తుని తాలూకా మిర్చి రైతులకు రసాయనిక ఎరువుల సరఫరా

ఎం. ఎల్. సి. విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 5—తుని తాలూకాలోని కొన్ని ప్రాంతాలలో మిర్చి పండించే రైతులకు వెంటనే రసాయనిక ఎరువులు సరఫరాచేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి శాసనసభ్యులు శ్రీమతి ఎస్. విజయలక్ష్మి వినతి పత్రాన్ని సమర్పించారు.

విస్తారంగా మిర్చి పండించే రైతులు ఎరువుల సరఫరా లేక ఆందోళనచెందుతున్నారు. సరైన సమయంలో పంటకు ఎరువులు వేయకపోతే మిర్చి పంట పూర్తిగా దెబ్బతిని, రైతు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యే ప్రమాదం వుందని శ్రీమతి విజయలక్ష్మి తన వినతి పత్రంలో పేర్కొన్నారు.

గతంలో ఈ ప్రాంతానికి ప్రత్యేక కోటా కింద ఎరువుల సరఫరా జరిగిన విషయాన్ని వినతి పత్రంలో ఆమె ప్రస్తావించారు.

మునిసిపల్ టీచర్లకు జీతాలు అందని స్థితి

మంత్రికి విజ్ఞాపన పత్రం

హైదరాబాద్, జనవరి 5— తూర్పు గోదావరిజిల్లా పామర్రుకోట, పెద్దాపురం మునిసిపాలిటీలకు చెందిన టీచర్లకు నెల జీతాలు సక్రమంగా చెల్లించేటట్లు చూడాలని కాంగ్రెస్ లెజిస్లేటర్ శ్రీ వి. కృష్ణమోహన్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఆయన రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఎల్లా సుబ్బారాయుడును ఇటీవల ఇక్కడ కలుసుకుని, సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో ఈ ఉపాధ్యాయులకు కడచిన ఆరు మాసాలుగా జీతాలు చెల్లించని కారణాన వారుపెక్కు ఇబ్బందులకు లోనవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు.

టీచర్లకు వేతనాలు చెల్లించని విషయమై సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీ సుబ్బారాయుడు హామీ నిచ్చారు.

సిరిసిల్ల సమితి భవనానికి శంకుస్థాపన

వేములవాడ, జనవరి 5—

అర లక్ష వ్యయంతో నిర్మించనున్న రెండు గదుల సిరిసిల్ల సమితి భవనానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు శంకుస్థాపన చేశారు. శాసనసభ్యులు శ్రీ జె. నరసింగరావు సభకు అధ్యక్షత వహించారు.

సిరిసిల్ల సమితి అధ్యక్షులు శ్రీ జి. వెంకటరెడ్డి స్వాగతం పలికారు. సిరిసిల్ల పంచాయతీ సర్పంచ్ శ్రీ రుద్ర శంకరయ్య స్వాగత, వన్నాన ప్రశంసలు సమర్పించారు. సిరిసిల్ల పంచాయతీవారు, వ్యక్తులు మంత్రిని పూలమాలలతో సత్కరించారు.

శాసనసభ్యులు శ్రీ బూపతి, వేములవాడ సమితి అధ్యక్షులు శ్రీ భువనగిరి రావు పార్లమెంటు సభ్యులు శ్రీ సత్యనారాయణరావు, శ్రీ రామగోపాలరెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ వి. కె శ్రీనివాసన్ ప్రభృతులు స్థానిక అవసరాల గురించి ప్రసంగించారు. వి. డి. ఓ శ్రీ రామచంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు.

వేములవాడ సమితి

వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచడంలో పంచాయతీ సమితి సభ్యులందరు ప్రభుత్వంతో సహకరించవలసినదిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు వేములవాడ సమితి సర్వసభ్య సమావేశంలో విజ్ఞప్తిచేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ సత్యనారాయణరావుకూడా ఈ సమావేశంలో ప్రసంగించారు. అధ్యక్షతవహించిన సమితి ప్రెసిడెంటు శ్రీ పి హెచ్ భగవంతరావు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తెచ్చారు. బి డి ఓ శ్రీ ఎం. త్రిలోచన్ కృతజ్ఞతలను తెలిపారు

విశాఖజిలాకు కొత్త పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ వాసుదేవరావు

హైదరాబాద్ జనవరి 5—విశాఖపట్టణం న్యాయవాది శ్రీ వాసుదేవరావు విశాఖజిలా సెషన్స్ జడ్జి కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో మూడేళ్ళపాటు వుంటారు.

పిఠాపురంలో కవితాగోష్ఠి

పిఠాపురం, జనవరి 5— ఇటీవల ఇక్కడ రాజారావు, రావయ్య రావు ప్రభుత్వ జూనియర్ కాలేజులో సాహిత్య సదస్సు జరిగినది. ప్రిన్సిపాల్ శ్రీమతి కె. శేషారత్నం అధ్యక్షతన అధ్యాపక సమావేశం జరిగినది. విద్యార్థిని, విద్యార్థుల వక్తృత్వ పోటీలు, కవితా రచన పోటీలను నిర్వహించారు. ప్రముఖ కవి శ్రీ సోమసుందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ జి. వి. వి. సత్యనారాయణమూర్తి

భారత ప్రభుత్వము

డిపార్టుమెంటు ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ

న్యూక్లియర్ ఫ్యూయెల్ కాంప్లెక్స్

అడ్వర్‌టైజ్‌మెంటు నెం. NFC/15/73

డిపార్టుమెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ, హైదరాబాద్‌లో న్యూక్లియర్ ఫ్యూయెల్ కాంప్లెక్స్‌నందు దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు ది. 5-2-1974 నాటికి కోరబడుచున్నవి.

సైంటిఫిక్ ఆఫీసర్/ఇంజనీర్ గ్రేడ్ SC 2 : జీతము: రు400-40-800-50-950 పైన మామూలు అలవెన్సులు(మొత్తము జీతము రు. 720/-లు) అర్హతలు మరియు అనుభవము:- మెకానికల్ లేదా కెమికల్ ఇంజనీరింగ్ మొదటి తరగతి డిగ్రీ ప్రాధాన్యత : వర్క్‌షాప్ట్, ఓర్పుయం, పేస్టేజ్ రిక్షన్, కాను రిక్షన్, వగైరాలలో ప్రసిద్ధి చెందిన సంస్థలో కనీసం 2 సం॥ల అనుభవముతో గుర్తింపబడిన ఇనిస్టిట్యూట్ నుంచి పట్టు స్టడీలో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమింగ్ కోరదగినది ఇన్ పేషంటు కంట్రోలు టెక్నిక్స్‌లో పరిజ్ఞానము. వయస్సు : 30 సం॥లలోపు. ఉత్సాహముతో పనిచేయగల్గి మంచి నిర్వహణ సాధించాలి.

బయట ప్రదేశముల నుండి పిలువబడిన అభ్యర్థులు ప్రయాణపు ఖర్చులు పొందుటకు అర్హులై వున్నారు

ఇతర వివరములతో దరఖాస్తు ఫారములు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయెల్ కాంప్లెక్స్, డిపార్టుమెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ, ఓల్డ్ యాక్ట్ కేజ్ పి. యస్. యం. మార్, బొంబాయి-400001 వారిమండ పోస్టు ద్వారా పొందవచ్చును. ఫారముల కొరకు పోస్టల్ అభ్యర్థనలు 22-1-1974 తేదీనాటికి లేదా ఆలోపుగాని అందునట్లు పంపవలయును. వాటితోపాటు స్వంత చిరునామాకలిగి (25 సెం. మీ × 10 సెం. మీ.) 25 పైసల స్టాంపు అంటించిన కవరు పంపవలయును. ఆ కవరుపై అడ్వర్‌టైజ్‌మెంటు నెంబరు మరియు దరఖాస్తుచేసిన ఉద్యోగము పేరు వ్రాయాలి.

davp 645 (268)/73

ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ

ప్రభుత్వ పశు ఉత్పత్తి క్షేత్రము-నకరికల్లు (గుంటూరు జిల్లా)

పశువుల వేలం నోటీసు

20-1-1974 తేదీ ఉదయం 10-30 గంటలకు ప్రభుత్వ పశు ఉత్పత్తి క్షేత్రము, నకరికల్లు (గుంటూరు జిల్లా)...పశువులను బహిరంగ వేలములో విక్రయింపబడును. పశువులను చూడదలిచినవారు ఉదయం 8-00 గంటలనుండి మధ్యాహ్నము 5-00 గంటల వరకుమందు నకరికల్లు పశువుల ఫారములో చూడవచ్చును. మరుదు 80 పశువులు వేలము వేయబడును.

వేలము వేయబడు పశువుల వివరములు

ముర్రాజాతి గేదెలు, ముర్రాజాతి పడలు ముర్రా జాతి దున్నలు, కార్సార్కుడుజాతి ఆవులు కార్సార్కుడుజాతి పెయ్యలు కార్సార్కుడు × ఒంగోలు వంతరజాతి ఆవులు- కార్సార్కుడు × ఒంగోలు వంతరజాతి పెయ్యలు కార్సార్కుడు × ఒంగోలు జాతి దూడలు (1 సంవత్సరము లోపువి) పెయ్యదూడలు మరియు కోడెదూడలు ఒంగోలుజాతి కోడె (నపుంసకము) ఒంగోలుజాతి దూడలు (1 సంవత్సరము లోపు) పెయ్య దూడలు మరియు కోడెదూడలు.

వేలం షరతులు -

1. వేలములో వాల్గొనదలచిన వారు వేలమునకు ముందుగా రు 100-00 లు ధరావత్తు చెల్లింపవలయును.
2. వేలములో గెలుపొందిన వారు పాట పొమ్ము మొత్తము పాట పూర్తి కాగానే 3% శేష్యులాక్కుతో సహా చెల్లించి పశువులను ఫారము నుండి తరలింపవలయును
3. ఏ కారణము తెలుపకయే, పాట నిలిపివేయుటకుగాని వేలం సమయమును మార్చుటకుగాని ఫారము మేనేజరు పెండెంటుగారికి అధికారముకలదు
4. వేలములో వాల్గొను వారి ధరావత్తు పొమ్ము వేలము పూర్తికాగానే తిరిగి ఇవ్వబడును
5. పాటలో గెలుపొందిన వారుధరావత్తు 3% శేష్యులాక్కుతోసహా మొత్తము డబ్బును మేనేజరు పెండెంటువారికి చెల్లించి ఆ దినమునే పశువులను తరలింపవలయును
6. పాటలో గెలుపొందినవారు పాట అనంతరము పశువులయొక్క మొత్తము డబ్బు చెల్లింపనియెడల వారియొక్క ధరావత్తును కోల్పోవుదురు

(సం) జి విద్యాసాగర్,
మేనేజరు పెండెంట్,
ప్రభుత్వ పశు అభివృద్ధి క్షేత్రము,
నకరికల్లు, (గుంటూరు జిల్లా).

నరసరావుపేట మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ ఉటంకించిన పనులకు తీసివేసిన టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి ది. 25-1-1974 సాయంత్రము 4-00 గంటలకు ఈ దిగువ పంక్తిలోదాకు చేగాని లేక అధికారము పొందిన వ్యక్తిచేగాని స్వీకరింపబడి. అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు. హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

టెండరు షెడ్యూల్సు, ఇతర వివరములు ఆఫీసు వేళలలో. మునిసిపల్ ఇంజనీరుగారి కార్యాలయము నుండి ది 16-1-1974 నుండి పొందవచ్చును.

వరుస నెంబరు	పని వివరములు	ఎస్టిమేటు	డిపాజిట్టు	టెండరు షెడ్యూల్సు ఖరీదు
1	మునిసిపల్ గరల్స్ హైస్కూలు పైప్సు లేబరేటరీ ఉపయోగార్థము కావలసిన సామాన్లు మార్చి 29 వ తేది లోపల సప్లయి చేయుటకు	రు. 2900-00	రు. 145-00	రు. 5-00
2	కుమ్మరి బజారులోని లాల్‌బహదూర్ మార్కెట్టు నుండి చిలకలూరిపేట రోడ్డు వరకు తిరిగి మెటలు వేయుటకు	6000-00	300-00	5-00
3.	ఆఫీసు బిల్డింగు రిపేరు చేయుటకు	2500-00	125-00	5-00
4	మునిసిపల్ హైస్కూలుకు రిపేరు చేయుటకు	5000-00	250-00	5-00
5	రావూకీ మునిసిపల్ ఆఫీసు బిల్డింగు రిపేరు చేయుటకు	2300-00	115-00	5-00
6.	కోట బజారు మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు రిపేరు చేయుటకు	5000-00	250-00	5-00
7.	ఫయిర్ బరన్ పేట మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు రిపేరు చేయుటకు	3500-00	175-00	5-00
8	మునిసిపల్ ట్రావెలర్స్ బంగాలా రిపేరు చేయుటకు	2900-00	145-00	5-00

ది 1-1-1974 కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10, Editor : Narla Venkateswara Rao

ప్రకటన

కృష్ణా జిల్లా పరిషత్, చిలకలపూడి

కృష్ణా జిల్లా పరిషత్ మరియు పంచాయతీ సమితుల యాజమాన్యములో పని చేయుటకు ఈ క్రింది షెడ్యూలు దాటిన ఉద్యోగములకు "కార్యదర్శి, కృష్ణా జిల్లా పరిషత్, చిలకలపూడి" చిరునామాకు ది. 16-1-1974 వ తేదీ లోపుగా తిరుగు రశీదు పొందు రిజిస్టరు పోస్టులో అందునట్లుగా దరఖాస్తులు అరకాపు పైన తెల్లకాగితముపైన ఈ క్రింద తెలుపబడిన వివరములతో పంపవలెను.

..... ఉద్యోగమునకు దరఖాస్తు:-

1. దరఖాస్తుదారుని పూర్తిపేరు
2. తండ్రి, లేక సంరక్షకుని పూర్తిపేరు, దరఖాస్తుదారు వివాహితయైన స్త్రీ అయినచో తర్వాత పూర్తిపేరు.
3. ప్రస్తుతం చిరునామా.
4. శాశ్వత చిరునామా.
5. పుట్టిన స్థలము, తాలూకా, జిల్లా
6. పుట్టిన తేదీ. ధృవ పత్రము నకలుతో
7. విద్య మరియు సాంకేతిక అర్హతలు ధృవ పత్రముల నకళ్ళతో
8. షెడ్యూలు కులములు లేక తెగలు లేక వెనుకబడిన తరగతులలో ఏదైనా ఒక దానికి చెంది యున్నచో ఆ కులము లేక తెగ లేక వెనుకబడిన తరగతి యొక్క వివరములు ధృవ పత్రముతో.
9. ఇది వరకు ఎదైన ఉద్యోగములో వున్న ఎడల దాని వివరములు.
10. రుసుము. చెల్లింపు దానకు చెలానా వగయిరా వివరములు.
11. అభ్యర్థి సంతకము.

1. దరఖాస్తుదారులు రు. 5/- (అయిదు రూపాయలు) రుసుమును తమ దరఖాస్తుతో చెల్లింపవలెను. అభ్యర్థులు తమ రుసుమును కృష్ణా జిల్లాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలోగాని, ప్రభుత్వ ఖజానాలలోగాని, కృష్ణా జిల్లా పరిషత్తు జనరల్ ఫండ్సు ఖాతాకు జమకట్టి అవలు చలానా దరఖాస్తుతో జతపరచి పంపవలెను. మనియార్డరులు మరియు పోస్టలు ఆర్డరులు అంగీకరింపబడవు.
2. షెడ్యూలు కులములు లేక తెగలకు దరఖాస్తుదారులు రుసుము చెల్లింపనక్కరలేదు. అట్లి దరఖాస్తుదారులు తమ కులము లేక తెగను తెలియపరచుచూ ధృవపత్రము పదవ తాలూకా తహసీల్దారుగారు లేక డిప్యూటీ తహసీల్దారుగారి వద్ద నుండి పొంది దరఖాస్తుకు జతపరచవలెను.
3. వెనుకబడిన వర్గమునకు చెందిన అభ్యర్థులు తమ దరఖాస్తులతోబాటు ఈ క్రింది నమూనాలో ఒక ధృవపత్రమును ఒక గెజిటెడ్ అధికారి లేక ఎం. ఎల్. ఎ. లేక ఎం. ఎల్. సి. లేక ఎం. పి. నుండి పొంది జతపరచవలెను.

COMMUNITY CERTIFICATE

This is to certify that Sri/ Smt/ Kumari ... ... Son/ Wife/ Daughter of Sri ... ... residing at ... ... belongs to ... ... No. ... ... in group ... ... Which is included in the list of other backward classes specified in G. O. Ms. No. 1793 Education, dt. 23-9-70 as amended by Government from time to time and in the Commission's instruction etc., for candidates.

Date: Signature
Place: Designation
Office seal.

4. ప్రస్తుతం ఈ జిల్లా పంచాయతీ రాజ్య సంస్థలలో నాన్. డి. యస్. సి. క్యాండిడేట్సుగా పనిచేయుచున్న వ్యక్తివారు వారి దరఖాస్తులు పంపవలెను. అట్లు దరఖాస్తులు చేయువారు ఉద్యోగములోనుండి తొలగింపబడుదురు. అట్టివారు తమ దరఖాస్తులతో పాటు వారి సర్వీసు వివరములు తెలుపు పత్రమును పంపించిన వి. డి. ఓ. గారి నుండి లేక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి గాని తీసికొని దరఖాస్తుకు జతపరచవలెను.
5. పెళ్ళను తేదీనుండి ఒక సంవత్సరము కాలము మాత్రమే పెళ్ళను లిస్టు అమలులో వుండును. అ లోపుగా ఉద్యోగము లభించిన వారి పేర్లు పెళ్ళను లిస్టునుండి నోటీసు లేకుండా తొలగింపబడును.
6. ఒకే అభ్యర్థి తమ అర్హతల నమసరించి ఏ పోస్టుకైనను లేక అట్టి అర్హతలుగల అన్ని పోస్టులకు దరఖాస్తు చేయవచ్చును. ఒక పోస్టుకు పెట్టిన దరఖాస్తు మరియొక పోస్టుకు అంగీకరింపబడదు. రుసుము ప్రతి దరఖాస్తుకు వేరుగా చెల్లింపవలెను ప్రతి దరఖాస్తు వేర్వేరు కవరులలో వలానా ఉద్యోగమునకు దరఖాస్తు అని కవరుపైన వివరముగా వ్రాసి పంపవలెను.
7. పై నిబంధనలకు ఎటువంటి సడలింపులు వుండవు. అసంపూర్తి దరఖాస్తులు. రుసుములు చెల్లింపని దరఖాస్తులు. పెళ్ళాంలో చేరని దరఖాస్తులు అంగీకరింపబడవు
8. దరఖాస్తుదార్లు తమ దరఖాస్తులతో ఆ యా పోస్టులకు అర్హతను సంపాదించిన సర్టిఫికెట్లు మరియు పుట్టిన తేదీ సర్టిఫికెట్ల నకళ్ళు గెజిటెడ్ ఆఫీసరుతో సంతకము చేయించి పంపించవలయును.
9. దరఖాస్తులు చేయు అభ్యర్థులు ది. 21-1-1974 ఉదయం 8-00 గంటలకు చిలకలపూడి జిల్లా పరిషత్ కార్యాలయమునందు పెళ్ళను కమిటీ ఎదుట స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూకు హాజరుకావలెను. హాజరగునపుడు వారితో ఒరిజినలు సర్టిఫికెట్లు అనగా పుట్టిన తేదీ మరియు ఆ యా పోస్టులలో పనిచేయుటకు అర్హతను తెలియచేయు సర్టిఫికెట్లు తీసుకురావలయును.

షెడ్యూలు

వ. నెం.	ఉద్యోగం పేరు	జాబితా సంఖ్య	వయసు ఎరిమితి 1-10-73నాటికి	అర్హతలు
1.	ఉర్దూ సెకండరీ గ్రేడు టీచర్లు	5	18 సం॥ల పైన 55సం॥ల లోపు	ఉర్దూ సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ సర్టిఫికెట్టు
2.	హయ్యర్ గ్రేడ్ టీచర్లు (తెలుగు)	10	-డిటో-	హయ్యర్ గ్రేడ్ టీచర్సు ట్రైనింగు సర్టిఫికెట్టు.
3	ఉర్దూ హయ్యర్ గ్రేడు టీచర్లు	5	-డిటో-	ఉర్దూ హయ్యర్ గ్రేడు సర్టిఫికెట్టు.
4.	గ్రేడ్-2 తెలుగు పండితులు	120	-డిటో-	భాషా ప్రవీణ ఓరియంటల్ టైటిల్ హోల్డర్సు. బి. ఎ. స్పెషల్ తెలుగు పండితుల ట్రెయినింగ్ బి. ఓ. ఎల్.
5	గ్రేడు-2 హిందీ పండితులు	20	-డిటో-	ప్రవారకీ (దక్షిణ భారత హిందీ ప్రచార సభ, మద్రాసు) పండిట్స్ ట్రెయినింగు సర్టిఫికెట్టు ఇవ హిందీ కమిషనరు పరీక్షలర్హిమెంటు ఎగ్జామినేషన్. హైదరాబాదు.
6.	మెడికల్ ఆఫీసర్సు ఆయుర్వేదికి	6	18 సం॥ల పైన 35సం॥ల లోపు	ఏ క్లాసు మరియు ఏ క్లాసు స్టేటుకలిగి వుండవలెను
7.	రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్సు (ఆయుర్వేదికి)	16	18 సం॥ల పైన 53సం॥ల లోపు	ఏ క్లాసు మరియు ఏ క్లాసు స్టేటస్ కలిగి వుండవలెను
8.	రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్సు(హోమియోపతిక్)	2	-డిటో-	డి. హెచ్. ఎం. (ఏ క్లాసు మరియు ఏ క్లాసు స్టేటస్)
9.	రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్సు (అల్లోపతిక్)	4	-డిటో-	ఎం బి బి.ఎస్., ఎల్ ఎం.పి.జి సి. ఐ. ఎం పరియు ఎల్ ఐ ఎం.
10	కాంపౌండర్సు (అల్లోపతిక్)	3	18 సం॥ల పైన 40సం॥ల లోపు	ఫార్మాసిస్టు గ్రేడు 1 లేక గ్రేడు 2 (అల్లోపతిక్) ప్యాసు అయి వుండవలెను.

1. 5వ కాలమున చూపబడిన విద్యార్హతలేకాక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే ఆమోదింపబడిన విద్యార్హతలు కలవారుకూడా 1 నుండి 5 వరకుగల ఉద్యోగములకు అర్హులే పెట్టుకొనవచ్చును.
2. జీత భత్యములు ప్రభుత్వము జి. ఓ.ల నమసరించి ఇవ్వబడును.

(సం) జి. సి. రెడ్డెయ్య,
కార్యదర్శి.
జిల్లా పరిషత్, కృష్ణా.

శ్రీకాశవాణి

సోమవారం, జనవరి 7

విజయవాడ

ము॥ 12-40 మారుతున్న ఆర్థిక వ్యవస్థలో లక్ష్యము ఏర్పరిచుట. ప్రసంగం: టి. జనవరింగం. 1-20 చిత్రతరంగిణి. 1-30 గజానన రావు తోషి : వయొలిన్, సా॥ 5-30 పేమూరి వనజాక్షి. 7-15సమీకృత ఆహారం అవసరమా - ప్రసంగం. 7-45 ఆధునిక కవిత్వంపై వర్ష సంపూర్ణ ప్రభావం- ప్రసంగం : జె. వరదేశీబాబు. స్వీయకవిత. రామమూర్తి. 9-15 కాలజ్ఞానం-ప్రసంగం : పి.హెచ్. సత్యనారాయణ. 9-30 ప్రాదేశిక సంగం సంగీత. 9-45 రసమయి.

హైదరాబాద్-ఎ

ఉ॥ 7-15 సంస్కృత పరిచయం : కిరాణ్యనీయం : శేషవంతుల నరసింహశాస్త్రి. 7-45 చిత్రసీమ. 8 25 వసంతి కృష్ణారావు. మ॥ 1.30 వి. ఎస్. నారాయణ్ : వయొలిన్. సా॥ 7-45 మీరు కోరిన పాటలు. 9-15 ప్రముఖ హిందీ రచయిత : జె శంకర్ ప్రసాద్ - ప్రసంగం : డాక్టరు కిమ్మేన్ నిర్మల్. 9-30 లలిత సంగీతం: సీత. అనసూయ. డిక్కి. విజయ కుమార్.

హైదరాబాద్-బి

ఉ॥ 8-10 కర్ణాటక సంగీతం. 8-25 చిత్ర సీమ. 9-00 హసన్ మహమ్మద్. మ॥ 2-20 విల్సిగానే. సా॥5-30 హిందూస్థానీ సంగీతం. 5-45 అంగంలోవర్సి. 8-05 కమల్‌సింగ్. మల్లికా షుజ్రాత్. 8-35 పార్లమెంటులో నేడు.











నూతన్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు



కాయకల్ప చికిత్స

హృదయము, ఊపిరితిత్తులు, పైత్యకోశము పూర్తిగా శిథిలముకాకుంటే, రోగి తిరిగే స్థితిలో వుంటే ఈ చికిత్స పొందవచ్చును. 3 లేక 4 మాసములలో ఈ చికిత్సవల్ల దేహములోవున్న అన్ని వ్యాధులు నివారణమగు టయే గాక సగము వయస్సు కలిసివచ్చును. అనగా 60 సంవత్సరములవారు ఈ చికిత్స పొందిన, 30 సంవత్సరముల ప్రాయములో వారికి వున్న యవ్వనంకలుగును. ఇంగ్లీషు ఆయుర్వేద, యునాని, హోమ్యోపతి, ప్రకృతివైద్యములవల్ల సాధ్యంకాని అన్ని వ్యాధులు నివారణ మగును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 2.00 M.O. పంపవలెను.

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోస్టు,
విశాఖపట్టణము.







"బర్కిలీ మృదుపైనదగుట వల్ల మంచి యుక్తమైనది"

మద్రాసులో ఒక ఖ్యాతి సహించిన ఇండస్ట్రియల్ కనసల్టెన్సీ యొక్క ఇండస్ట్రియల్ ఇంజనీరు మరియు మానేజింగ్ డైరెక్టరుగా ఉంటున్న మిస్టర్ ఎస్. వి. కె. మూర్తిగారు అంటారు,

"అవును, నేను ఎల్లప్పుడూ బర్కిలీనే కోరితిని, కారణం అది రుచికి తగుండి తక్కువ ఘాటైనది" అంటారు ఘనులైన మద్రాసులో ఇండస్ట్రియల్ ఇంజనీరగు మిస్టర్ ఎస్ వి. కె. మూర్తి.

పీరి తెచ్చిన వర్జీనియా పొగాకులు మరియు వాటి ఉత్పన్నమైన మిశ్రితము బర్కిలీకి సాటిలేని మృదువుగా మత్తెక్కించెడి రుచిని పొందింప చేయును. అత్యంత తృప్తికరమైనదని లక్షలాది వ్రణలు గ్రహిస్తారు మృదువైన ఘాటు కై ముందంజ వేయండి. బర్కిలీపైపే మళ్ళండి.





బర్కిలీ
కమ్మని రుచి ధారాళమైన పొగ
కారణం అది మృదువైన ఘాటు కలది
ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన వుత్పత్తి

గరిష్ఠ ధర 87 పైసలు 10
(స్థానిక పన్నుల అనుసారం)

BKMC-1/73 TEL